PRGI Reg No -“APTEL/26/A1193

నేటి
# శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి.....
శుభోదయ
ప్రతిక్షణం... ప్రజల కోసం...
www.netishubhodaya.com
96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి 01, సంచిక 103, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, బుధవారం - 03 - జూన్ - 2026 , వెల రూ.5/-



### ఆగస్టు 6 లోపు ట్యాంక్ బండ్‌పై ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

- జయశంకర్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయకపోవడం విచారకరమన్న కవిత
- అమరవీరుల కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్
- డిమాండ్లను నెరవేర్చకపోతే భారీ ఉద్యమం చేస్తామని హెచ్చరిక

హైదరాబాద్: తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి రోజైన ఆగస్టు 6వ తేదీ లోపు హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పై మిగతా 2 లో

‘ఎస్ఐఆర్’ను సీరియస్ గా తీసుకోవాలి..

# గొడ్డలి పార్టీతో జాగ్రత్త

## శ్రేణులకు చంద్రబాబు కఠిన సందేశం

- ★ ఎస్ఐఆర్‌ను నిర్లక్ష్యం చేయొద్దని పార్టీ శ్రేణులకు చంద్రబాబు ఆదేశం
- ★ చిన్న పామునైనా పెద్ద కర్రతో కొట్టాలంటూ ప్రత్యర్థి పార్టీపై తీవ్ర వ్యాఖ్యలు
- ★ ఎస్ఐఆర్ ప్రక్రియలో మిత్రపక్షాలైన జనసేన, బీజేపీలతో సమన్వయం ముఖ్యం అని సూచన
- ★ కార్యకర్తల సంక్షేమం, సాధికారతకు పార్టీ పెద్దపీట వేస్తుందని హామీ



అమరావతి: ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను అత్యంత సీరియస్‌గా తీసుకోవాలని, ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా భవిష్యత్తులో నష్టపోతామని తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ శ్రేణులకు గట్టిగా దిశానిర్దేశం చేశారు. మిగతా 2 లో



## తెలుగు జాతి ఎప్పుడూ ఒక్కటే

### తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన చంద్రబాబు

- రెండు తెలుగు రాష్ట్రాలు అభివృద్ధిలో పోటీ పడాలన్న చంద్రబాబు

అమరావతి: తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ... రెండు రాష్ట్రాలు భౌగోళికంగా విడిపోయినప్పటికీ, మిగతా 2 లో

### దేశంలోనే 32,000 టన్నుల పసిడి..

### ఇళ్లలోని బంగారం రీసైకిల్ చేద్దాం: ప్రధాని మోదీ పిలుపు





- ఇళ్లలో, ఆలయాల్లో ఉన్న బంగారాన్ని రీసైకిల్ చేయాలని ప్రధాని మోదీ పిలుపు
- బంగారం దిగుమతులు తగ్గించి విదేశీ మారక నిల్వలను కాపాడటమే లక్ష్యం
- ఒక శాతం బంగారం రీసైకిల్ చేసినా దిగుమతులు 30% తగ్గుతాయని నిపుణుల అంచనా

“ధైర్యముంటే నన్ను అరెస్ట్ చేసుకోండి”..

ధర్నాకు అనుమతి నిరాకరణపై

## మమతా బెనర్జీ ఫైర్!

- కోల్‌కతాలో ధర్నాకు పిలుపునిచ్చిన మమతా బెనర్జీ
- ధర్నాకు అనుమతి నిరాకరించిన పోలీసులు
- అనుమతి ఇవ్వకపోయినా ధర్నా నిర్వహిస్తామన్న మమత



పశ్చిమ బెంగాల్: పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ బీజేపీ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. కోల్‌కతాలో తాను చేపట్టబోయే ధర్నాను అడ్డుకోవాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ధైర్యముంటే నన్ను అరెస్ట్ చేసుకోండి అంటూ పోలీసులకు బహిరంగంగా సవాల్ విసిరారు. మిగతా 2 లో

## విద్రోహ శక్తుల నుండి రాష్ట్రాన్ని కాపాడుకుందాం

### తెలంగాణ అస్తిత్వ పరిరక్షణ కోసం ‘కేసీఆర్ దళం’ ఎల్లప్పుడూ ప్రజల గొంతుకగా నిలుస్తుంది

- ‘అసమానతలు, అవమానాలు, అణిచివేతల నుండి తెలంగాణ ప్రజలకు విముక్తి లభించిన రోజు జూన్ 2
- కేసీఆర్ నాయకత్వంలోనే పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రగతి ప్రస్థానానికి నాంది పడింది
- ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో పార్టీ శ్రేణులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




హైదరాబాద్: జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ అధినేత, ఉద్యమ నాయకుడు మిగతా 2 లో

### అధైర్యపడొద్దు.. అండగా ఉంటా

## అమరావతి రైతులతో వైఎస్ జగన్

### కూటమి ప్రభుత్వ ఆగడాలను అడ్డుకుంటాం

- మొదటి తీసుకున్న 50వేల ఎకరాలకే దిక్కులేదు
- ఇప్పుడు మళ్లీ 50వేల ఎకరాలు అంటున్నారు
- భూములు ఇవ్వని రైతుల్ని కూటమి ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులు గురి చేస్తోంది
- రైతుల్ని బలవంత పెట్టడం సరికాదు
- ‘రైతుల అభిప్రాయాలకు అనుగుణంగా ముందుకు వెళ్తాం



తాడేపల్లి: అమరావతి ప్రాంత రైతులకు అండగా ఉంటామని, కూటమి ప్రభుత్వ ఆగడాలను అడ్డుకుంటామని మిగతా 2 లో

### భారత్‌లో ఎబోలా కేసులు లేవు.. కానీ!: కేంద్రం కీలక అడ్వైజరీ

అంతర్జాతీయ ప్రయాణికుల కోసం కేంద్ర ఆరోగ్య శాఖ మార్గదర్శకాలు




- ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించడంతో అప్రమత్తత
- ఈ వైరస్‌కు టీకాలు లేకపోవడంపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళన

### హైదరాబాద్‌లో సభ.. జనసేనకు హైకోర్టులో చుక్కెదురు!




- హౌస్ మోషన్ పిటిషన్‌ను తిరస్కరించిన న్యాయస్థానం
- సాయంత్రం మీడియా సమావేశం నిర్వహించనున్న పవన్ కల్యాణ్
- హైదరాబాద్‌లో సభను తీవ్రంగా వ్యతిరేకించిన పార్టీలు




### తిరుపతి కేంద్రంగా రైల్వే డివిజన్.. పాత డిమాండ్‌ను కొత్తగా తెరపైకి తెచ్చిన విజయసాయిరెడ్డి

- తిరుపతి కేంద్రంగా ప్రత్యేక రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాండ్
- కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి విజ్ఞప్తి
- 'బాలాజీ రైల్వే డివిజన్' ఏర్పాటు చేయాలన్నది పాత డిమాండ్ అని వెల్లడి
- ప్రస్తుతం తిరుపతి జిల్లా నాలుగు డివిజన్ల పరిధిలో ఉండటంతో సమస్యలు

ప్రపంచానికే తెలంగాణను గేట్‌వేగా

## నిలబెట్టాలన్నదే నా కల



- రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చడమే లక్ష్యం
- పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు
- ప్రభుత్వ పురోగతిని వివరించిన సీఎం రేవంత్ రెడ్డి
- అన్ని ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తున్నారని హర్షం
- 4.5 లక్షల ఇళ్లు నిర్మించాలన్నదే లక్ష్యమని వెల్లడి

హైదరాబాద్: ప్రపంచానికే తెలంగాణను గేట్‌వేగా నిలబెట్టాలన్నది తన కల అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దానికి తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంటే మార్గమని తెలిపారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, మిగతా 2 లో

## తెలంగాణలో పోటీ చేస్తాం..

# నేనే తిరుగుతా

### తెలంగాణ ప్రజలే అండగా నిలిచారు..

- తెలంగాణ ప్రజలే అండగా నిలిచారు..
- మీ ఇష్టానికి మాట్లాడితే నేను భయపడాలా? : పవన్
- నాకు అధికారంపై ప్రేమ లేదు..
- బెదిరింపులకు లొంగే వాడిని కాదు..
- నిరూపణ అయితే స్వాధీనం చేసుకోండి..



హైదరాబాద్: “ఇప్పటి వరకు నిర్ణయించుకోలేదు. మీరు అంటున్నారు గనక చెబుతున్నా. తెలంగాణలో జనసేన ఉంటుంది. మేం ఇక్కడ పోటీ చేస్తాం. అవసరమైతే తెలంగాణలో నేనే తిరుగుతాను. మేమే తిరుగుతాం. మిగతా 2 లో

## “టెన్త్ విద్యార్థికి ఎమ్మెల్యే బొలిశెట్టి రూ.10వేలు ఆర్థిక సహాయం”



తాడేపల్లిగూడెం జూన్ 2 (అవినాష్ మారంపూడి నేటి శుభోదయ)::: ప్రతిభావంతుడైన విద్యార్థికి శాసన సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ రూ.10,000లు ఆర్థిక సహకారం అందించారు.తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెంటపాడు గ్రామానికి చెందిన దూడల సత్యవతి కుమారుడు చరణ్ శ్రీ సాయి అనే విద్యార్థి పెంటపాడు ప్రభుత్వ పాఠశాలలో చదివి,10వ తరగతి పరీక్షా ఫలితాలలో ప్రథమ స్థానం, పెంటపాడు మండల స్థాయిలో తృతీయ స్థానం సాధించాడు. స్థానిక జనసేన కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే విద్యార్థి దూడల చరణ్ శ్రీ సాయి ని అభినందించి ఆర్థిక సహకారం అందించారు.తమ కుమారునికి ఆర్థిక సహకారం అందించిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కి విద్యార్థి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాలూరు వెంకటేశ్వరరావు పైబోయి వెంకటరామయ్య తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సిగనాపల్లిలో జనాభా తగ్గుదలపై అధికారుల పరిశీలన



గూడెం కొత్తవీధి, నేటి శుభోదయ, జూన్ 2: అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం దామనాపల్లి పంచాయతీ పరిధిలోని సిగనాపల్లి గ్రామంలో 2011 జనాభా లెక్కలతో పోలిస్తే ప్రస్తుతం జనాభా పెరుగుదల లేకపోవడం, కొంత మేర తగ్గుదల కనిపించడంతో అధికారులు గ్రామాన్ని సందర్శించి వివరాలు సేకరించారు.దామనాపల్లి పంచాయతీ ప్రత్యేక అధికారి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ కళ్యాణ్ బాబు పంచాయతీ అభివృద్ధి అధికారి ఆర్.లక్ష్మితో కలిసి గ్రామంలో పర్యటించి స్థానికులను అడిగి జనాభా తగ్గుదలకు గల కారణాలను తెలుసుకున్నారు. ముఖ్యంగా ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలసలు, కుటుంబాల స్థిర నివాస మార్పులు వంటి అంశాలపై గ్రామస్తులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సాగిన బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## పెదవలసలో సెన్సస్ ప్రక్రియపై క్షేత్రస్థాయి తనిఖీ



గూడెం కొత్తవీధి,నేటి శుభోదయ,జూన్ 2: సెన్సస్--2026 కార్యక్రమంలో భాగంగా గూడెం కొత్తవీధి మండలం పెదవలస గ్రామంలో అసిస్టెంట్ ఛార్జ్ ఆఫీసర్, ఎంపీడీవో బిహెచ్‌వీ రమణబాబు క్షేత్రస్థాయిలో పరిశీలనలు నిర్వహించారు. గ్రామంలో జనాభా నమోదు, గృహ వివరాల సేకరణ తదితర అంశాలపై అధికారులతో సమీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా సిబ్బందికి అవసరమైన సూచనలు అందజేసి, సమాచార సేకరణను కచ్చితత్వంతో నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో జగదీష్, పెదవలస పంచాయతీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ కిట్లంగి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## “ఆటో కార్మికునికి ఎమ్మెల్యే బొలిశెట్టి రూ.5వేలు ఆర్థిక సహకారం”



తాడేపల్లిగూడెం జూన్ 2 (అవినాష్ మారంపూడి నేటి శుభోదయ):::ఆటో కార్మికునికి శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ రూ.5,000లు ఆర్థిక సహకారం అందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు మేరకు పి 4 కార్యక్రమంలో భాగంగాఎమ్మెల్యే బొలిశెట్టి ప్రతినెలా ఒక ఆటో కార్మికునికి 5వేల రూపాయలు ఆర్థిక సహకారం అందిస్తున్నారు.స్థానిక జనసేన కార్యాలయంలో మంగళవారం పి 4 సేవా కార్యక్రమం నిర్వహించారు. తాడేపల్లిగూడెం పట్టణం ప్రభాత సెంటర్,దుర్గా ఆటో యూనియన్ సభ్యుడు సత్యనారాయణ అనే ఆటోకార్మికునికి రూ. 5వేలు రూపాయలు ఆర్థిక సహకారం అందజేశారు.ఆపదలో ఉన్న కార్మికులను ఆదుకుంటున్న ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కు ఆటో యూనియన్ నాయకులు ధన్యవాదాలుతెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాలూరి వెంకటేశ్వరరావు, మద్దాల మణికుమార్ ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్య భద్రతే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**– మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి – కొండకమర్లలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**



ఓడి చెరువు, (కొండకమర్ల), నేటి శుభోదయ ::: ఓడి చెరువు మండలం కొండకమర్ల గ్రామంలో నిర్వహించిన ఉచిత ఆరోగ్య వైద్య శిబిరానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన శిబిరాన్ని పరిశీలించి, వైద్య సేవలు పొందుతున్న ప్రజలతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ ద్వారా ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు చేరువ అవుతున్నాయని పేర్కొన్నారు. శిబిరంలో పలువురు వైద్య నిపుణులు పాల్గొని రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించ డంతో పాటు అవసరమైన మందులను అందజేశారు. ఈ వైద్య శిబిరాన్ని గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో వినియోగించుకొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారుఈ సందర్భంగా రమాదేవి హాస్పిటల్‌కు చెందిన డాక్టర్లు వెంకటేష్, మనోహర్‌లను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి శాలువాతో సన్మానించి వారి సేవలను అభినందించారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు, మండల టీడీపీ కన్వీనర్ జయచంద్ర, అల్లా బకాస్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు నిజాం, కంచి సురేష్, జాకీర్, బాలకృష్ణారెడ్డి, కొత్త సుధాకరరెడ్డి, సురేష్, ఇర్షాద్, షానవాజ్, గంగాధరి, మల్లాపల్లి ఓబుల్ రెడ్డి, కృష్ణమూర్తి, శ్రీనివాసులు, టీడీపీ నాయకులు, వైద్య సిబ్బంది, గ్రామ పెద్దలు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## చదువు పంచుదాం అనే నినాదానికి నిలువెత్తు నిదర్శనం

**-- శ్రీ అమృత ఇంగ్లీష్ మీడియం హై స్కూల్**




కాకినాడ జిల్లా: జగ్గంపేట జూన్ 02 నేటి శుభోదయ:విద్య ప్రతి చిన్నారి హక్కు అనే భావనతో జగ్గంపేటలోని శ్రీ అమృత ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ పేద విద్యార్థులకు అండగా నిలుస్తోంది. పాఠశాల డైరెక్టర్ మరియు ప్రిన్సిపాల్ జి. లోవరాజు మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ విద్యార్థి కూడా చదువుకు దూరం కాకూడదనే లక్ష్యంతో ప్రత్యేక ఫీజు రాయితీలు అందిస్తున్నామని తెలిపారు.తండ్రి లేని విద్యార్థులకు 40 శాతం ఫీజు రాయితీ కల్పించడంతో పాటు, వారు ఏ తరగతిలో చేరినా 10వ తరగతి వరకు అదే రాయితీ కొనసాగుతుందని వివరించారు. అలాగే తల్లిదండ్రులు ఇద్దరూ లేని చిన్నారులకు కుటుంబ ఆర్థిక పరిస్థితిని బట్టి 60 నుంచి 80 శాతం వరకు ఫీజు రాయితీ అందిస్తున్నామని చెప్పారు.ఇంగ్లీష్ మీడియం విద్య పేద విద్యార్థులకు అందని ద్రాక్షగా మారకూడదనే సంకల్పంతో ఈ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని లోవరాజు పేర్కొన్నారు. పాఠశాల మొదటి బ్యాచ్‌తోనే 10వ తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించడం తమ విద్యా నాణ్యతకు నిదర్శనమని తెలిపారు.పేద విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం పాఠశాలను సంప్రదించాలని ఆయన కోరారు. విద్యను వ్యాపారంగా కాకుండా, విద్యార్థుల విద్యాభివృద్ధినే ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు.

## సీఎం చంద్రబాబుపై పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి

**– మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**




బుక్కపట్నం, నేటి శుభోదయ ::: బుక్కపట్నం మండల కేంద్రంలో నిర్వహించిన శ్రీ పెద్దమ్మ, శ్రీ చౌడేశ్వరి తల్లి ఊరి జాతర మహోత్సవాలకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు మరింత సేవ చేసేలా పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు.నార్సింపల్లిలో యువకుడు సాయికుమార్ రోడ్డు ప్రమాదంలో మృతితో ఆ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి.అనంతరం నర్సింపల్లి గ్రామానికి చెందిన టీడీపీ మాజీ ఎంపీటీసీ కేశప్ప సోదరుడి కుమారుడు సాయి కుమార్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో



మృతి చెందడంతో, ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించారు. మృతుని భౌతికయానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందడం అత్యంత బాధాకరమని అన్నారు. ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ఆ కుటుంబానికి భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు.శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని భరోసా కల్పిస్తూ, పార్టీ మరియు తమ కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బుక్కపట్నం మండల స్థానిక టీడీపీ నాయకులు కార్యకర్తలు, గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ ఆశయాలతో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న తుమ్మలపల్లి రమేష్

**డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా 500 మందికి అన్నదానం**



కాకినాడ జిల్లా, జగ్గంపేట జూన్ 02 నేటి శుభోదయ:జగ్గంపేట పట్టణంలోని పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహించారు.ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ, సమాజంలోని నిరుపేదలకు సేవ చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు, సేవా స్ఫూర్తితో ప్రతి మంగళవారం డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా అన్నదాన కార్యక్రమాన్ని నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సుమారు 500 మందికి భోజనం అందజేశారు. అనంతరం తుమ్మలపల్లి రమేష్ స్వయంగా భోజనం వడ్డించి ప్రజలతో మమేకమయ్యారు.ఈ కార్యక్రమంలో మాదారపు వీరబాబు, గాది నాగరాజు, పులి ప్రసాద్, టాటా శ్రీను, డ్రిల్ మాస్టారు, కొలమూరు బుజ్జి, గోకేడ పండు జనసేన నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సుజనా చౌదరికి జన్మదిన శుభాకాంక్షలు

**తెలియజేసిన రాజానగరం నియోజకవర్గం బిజెపి మాజీ కన్వీనర్ నీరుకొండ వీరన్న చౌదరి..!**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె):హైదరాబాద్ లో మాజీ కేంద్ర మినిష్టర్, విజయవాడ ఈస్ట్ ఎమ్మెల్యే సుజనా చౌదరికి రాజానగరం నియోజకవర్గం బిజెపి కన్వీనర్ నీరుకొండ వీరన్న చౌదరి జన్మదిన శు భాకాంక్షలుతెలియజేసారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం గల వీరన్న చౌదరికి ఎమ్మెల్యే సుజనా చౌదరికి దశాబ్దాల కాలం నుంచి సన్నిహిత్య సంబంధాలు ఉన్నాయి. అంతేకాకుండా వీరిద్దరూ ఆత్మయంగా కలుస్తూ ఉంటారు. కాగా వ్యక్తిగత కారణాల దృష్ట్యా హైదరాబాద్ వెళ్లిన నీరుకొండ వీరన్న చౌదరి మంగళవారం సుజనా చౌదరి కార్యాలయానికి వెళ్లి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కొంతసేపు ఇద్దరు ఆత్మీయంగా మాట్లాడుకున్నారు. ఈ కార్యక్రమంలో వీరన్న చౌదరి సన్నిహితులు, బంధువులు పాల్గొన్నారు.

## బాలిక జీవితంలో కిషోర్ దశ ముఖ్యమైనది




పెనమలూరు, జూన్ 2( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) కిషోరి వికాసం కార్యక్రమం తాడిగడప అంగన్వాడీ కేంద్రంలో ఐ .సి .డి ఎస్ సూపర్వైజర్ శ్రీలత సమక్షంలో కిషోరి వికాసం ప్రోగ్రాం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పీతా గోపీచంద్, లీగల్ కమ్ ప్రొబేషన్ ఆఫీసర్ వల్లే శైలజ ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులను తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు.కిషోరి దశ అనేది బాలిక జీవితంలో ఎంతో ముఖ్యమైన దశ అని ఈ కాలంలో శారీరక, మానసిక, భావోద్వేగ మరియు సామాజిక మార్పులు జరుగుతాయ ని . ఎత్తు, బరువు పెరగడం, ఆలోచనా శక్తి అభివృద్ధి చెందడం, ఆత్మవిశ్వాసం పెరగడం వంటి మార్పులు సహజంగా కనిపిస్తాయి అని .ఈ దశలో పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, క్రమం తప్పకుండా వ్యాయామం మరియు మంచి విద్య చాలా అవసరం అని తెలిపారు. అలాగే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారికి సరైన మార్గదర్శకత్వం అందించడం ద్వారా కిషోరులు తమ లక్ష్యాలను సాధించగలుగుతారు అని తెలిపారు.నాణ్యమైన విద్య అలాగే సరైన పౌష్టికాహారం అందించటంలో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు కృత నిశ్చయంతోఉన్నారని తెలిపారు. న్యాయవాది శైలజ మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్ల వినియోగం వలన విద్యార్థులు దారి తప్పుతున్నారని తల్లిదండ్రులు సాధ్యమైనంతవరకు పిల్లలను స్మార్ట్ ఫోన్ లకు దూరంగా ఉంచాలని తెలిపారు ఫోక్సో యాక్ట్ గురించి అవగాహన కల్పించారు. ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ లో అపరిచిత వ్యక్తులు చేసే మోసాల గురించి వివరించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలత మాట్లాడుతూ సైబర్ నేరాలు బాల్యవివాహాల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల ఆలయానికి విరాళం అందజేత



విజయవాడ, జూన్ 2 (నేటి శుభోదయ):- శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల ఆలయానికి పెనమలూరుకు చెందిన కిలారు రామ్మోహనరావు వారి భార్య కీ.శే. కిలారు విశాలక్ష్మీ జ్ఞాపకార్థం భార్య పేరున ఉచిత ప్రసాదం పంపిణీ స్కీమునకు రూ.1,25,000/-, శ్రీ మల్లేశ్వర స్వామి వారి ఆలయం అభివృద్ధికి రూ.50,000/-, గో సంరక్షణకు రూ.50,000/-, మొత్తం రూ.2,25,000/- విరాళాన్ని ఆలయ అర్చక స్వాముల సమక్షంలో ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ) కి అందజేశారు. ఈ సందర్భంగా దాతకు అమ్మవారి దర్శనం చేయించి వేద పండితుల ఆశీర్వచనంతో పాటు అమ్మవారి చిత్రపటాన్ని, శేషవస్త్రాని, లడ్డూ ప్రసాదాలను అందజేశారు.

## ఇంద్రకీలాద్రిపై సరస్వతి యాగం



విజయవాడ, జూన్ 2 (నేటి శుభోదయ):- నెలకోసారి వచ్చు మూల నక్షత్రము శ్రీ అమ్మవారి నక్షత్రము, ఈ సందర్భంగా పాత యాగశాలలో వైదిక కమిటీ ఆధ్వర్యంలో సీనియర్ ముఖ్య అర్చకులు యజ్ఞ నారాయణ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక సరస్వతి యాగం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ అమ్మవారిని సరస్వతీ రూపంలో పూజించడం జరిగింది. రానున్న విద్యా సంవత్సరంలో విద్యార్థులకు మంచి జరగాలని సంకల్పం చెప్పి సరస్వతి యాగం వద్ద విశేష పూజలు నిర్వహించారు.

## శ్రీ కనకదుర్గమ్మ వారిని దర్శించుకున్న దర్శకుడు హను రాఘవపూడి



విజయవాడ, జూన్ 2 (నేటి శుభోదయ):-.రెబల్ స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న ‘ఫౌజీ’, చిత్ర దర్శకుడు హను రాఘవపూడి మంగళవారం మధ్యాహ్నం ఇంద్రకీలాద్రిని సందర్శించారు. శ్రీ కనక దుర్గమ్మ వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆయనకు వేదాశీర్వచనం అందించి, అమ్మవారి చిత్రపటాన్ని, శేషవస్త్రాని, తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా దర్శకుడు హను రాఘవపూడి మాట్లాడుతూ ‘ఫౌజీ’ చిత్రానికి సంబంధించిన కీలక అప్‌డేట్‌ను పంచుకున్నారు. సినిమా షూటింగ్ ఇప్పటికే 80 శాతం పూర్తయిందని స్పష్టం చేశారు. మిగిలిన భాగాన్ని కూడా త్వరగతిన పూర్తి చేసి, ప్రేక్షకులకు అందించడానికి చిత్ర యూనిట్ శ్రమిస్తోందని తెలిపారు.

## దేవాదాయ శాఖా మాజీ అసిస్టెంట్ కమీషనర్ శాంతికి రిమాండ్ పొడిగింపు

విజయవాడ, జూన్ 2 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ఏపీ దేవాదాయ శాఖ మాజీ అసిస్టెంట్ కమిషనర్ శాంతి రిమాండ్ పొడిగించారు. మంగళవారం తో శాంతి రిమాండ్ ముగియనుండటంతో, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శాంతిని న్యాయమూర్తి ఎదుట ఎ సి బి అధికారులు హాజరుపరిచారు.శాంతి రిమాండ్‌ను ఈ నెల 15 వరకు పొడిగిస్తూ ఏసీబీ కోర్టు ఆదేశాలు జారిచేసింది.ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారని శాంతిపై కేసు నమోదు చేశారు.ప్రస్తుతం విజయవాడలోని జిల్లా జైలులో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు.

## తెలంగాణ సాధన కోసం అమరవీరుల త్యాగాలు మరువలేనివి

: మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అమరవీరుల స్తూపం వద్ద మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అమరవీరులకు నివాళు లు అర్పించారు. అమరవీరుల కుటుంబాలకి సన్మానం చేశారు.అనంతరం మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం ఉద్యమకారులు చేసిన త్యాగం మరువలేదని కొనియాడారు.తెలంగాణ ఆత్మ గౌరవాన్ని ఢిల్లీలో రేవంత్ రెడ్డి తాకట్టు పెట్టారని దుయ్యబట్టారు.ఎంతోమంది బలిదానాలు చేసి సాధించుకుంటే ఆనాడు రేవంత్ సోనియాను బలిదేవత అన్నాడు ఇప్పుడు తెలంగాణ దేవత అంటున్నాడు.ఇప్పుడు కాంగ్రెస్ అసలు కాంగ్రెస్ కాదు ఇది హైబ్రిడ్ కాంగ్రెస్ రెండు కళ్ల సిద్ధాంతంతో అన్ని పార్టీలతో రేవంత్ సంసారం చేస్తున్నారని ఆనాడు తెలంగాణ ఏర్పాటును అపహాస్యం చేసిన రేవంత్ రెడ్డి ఈనాడు అమరువీరులకు నివాళులు అర్పిస్తుంటే విడ్డురం అనిపించిందన్నారు.అమరవీరులకు 250గజాల స్థలం 10లక్షల రూపాయలు ఇచ్చిన ఇళ్ళు కట్టిస్తాం అన్నారు వారు కట్టించిన వాటితో తెలంగాణ నిండిపోయింది అని ఏద్దేవా చేశారు.40ఏళ్ల ఇండస్ట్రీ వాళ్ళు ఖమ్మంలో తెలంగాణ తల్లి విగ్రహం లేకుండా చేద్దాం అనుకున్నారు కానీ అది జరగనీయకుండ నేను అడ్డం పడి దాన్ని నిలిపివేసి తెలంగాణ తల్లి సర్కిల్ ఏర్పాటు చేసాం.. జయశంకర్ సార్ విగ్రహం పెట్టి దంసలాపురం ఓవర్ బ్రిడ్జ్ ఆయన పేరు పెట్టాం అది మాకు ఉన్న నిబద్ధత. వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే మీరు పెట్టిన తెలంగాణ తల్లి విగ్రహాల్ని గాంధీ భవనుకు పంపుతాం అని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో దూమ్ దాం తో కళాకారులూ ఉద్యమాన్ని ఉర్రుతలుగించారని కితాబునిచ్చారు.కార్యక్రమంలో మాజీ చైర్మన్లు లింగాల కమలరాజు, కూరాకుల నాగభూషణం, ఆర్ జే సి కృష్ణ, ఖమర్,పగడాల నాగరాజు,బచ్చు విజయ్ కుమార్, నాయకులు ఉప్పల వెంకట్ రమణ,బొమ్మెర రామ్మూర్తి,డోకుపర్తి సుబ్బారావు,బత్తుల తిరుమలరావు, పగడాల నరేందర్, కృష్ణారావు,రాజ్ కుమార్,మేకల సుగుణరావు, లింగనబోయిన సతీష్,ధనలక్ష్మి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## పుట్టపర్తి చిత్రావతి రోడ్డులో చిల్డ్రన్ పార్కును సందర్శించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

- రాజ్ పత్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్

ప్రాజెక్ట్ డైరెక్టర్ శివనాథ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి




పుట్టపర్తి, నేటి శుభోదయ ::: పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మంగళవారం పుట్టపర్తి పట్టణంలోని చిత్రావతి రోడ్డులో ఉన్న చిల్డ్రన్ పార్కును సందర్శించారు. పార్కులో ఏర్పాటు చేసిన వివిధ సౌకర్యాలను పరిశీలించి, చిన్నారులకు మరింత ఉపయోగకరంగా ఉండే విధంగా నిర్వహణ చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా రాజ్ పత్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ కంపెనీ ప్రాజెక్ట్ డైరెక్టర్ శివనాథ్‌ను కలిసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.




అనంతరం పుట్టపర్తి అభివృద్ధికి ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ సంస్థల సహకారం కూడా ఎంతో అవసరమని మాజీ మంత్రి పేర్కొన్నారు. పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సదుపాయాల కల్పనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, రాజ్ పత్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రతినిధులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## బాపట్లలో మండలి వెంకటకృష్ణారావు శతజయంతి ఉత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



బాపట్ల నేటి శుభోదయజూన్ 2:ప్రముఖ గాంధేయవాది, మాజీ మంత్రి కీ.శే. మండలి వెంకటకృష్ణారావు శతజయంతి ఉత్సవాల ఆహ్వాన పత్రికను బాపట్ల టౌన్ హాల్ వద్ద ఆహ్వాన కమిటీ సభ్యులు వైభవంగా ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి సౌజన్యంతో, ధృతి సాహిత్య సాంస్కృతిక సామాజిక సంస్థ ఆధ్వర్యంలో ఈ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని బుధవారం బాపట్లలో ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. బాపట్ల టౌన్ హాల్ (కోన కళాక్షేత్రం) వేదికగా సాయంత్రం ఆరు గంటలకు సభా కార్యక్రమం, అనంతరం రాత్రి ఆరున్నర గంటలకు నాటక ప్రదర్శన జరగనున్నాయి.ధృతి సంస్థ అధ్యక్షులు కళ్ళం హరినాథ్ రెడ్డి అధ్యక్షతన జరిగే ఈ సభా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ, అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, మాజీ ఉపసభాపతి కోన రఘుపతి హాజరుకానున్నారు. అలాగే గౌరవ అతిథులుగా బౌద కార్పొరేషన్ చైర్మన్ సలగల రాజశేఖర్, ఏపీఎస్సిటీవి టీడీసీ డైరెక్టర్ డాక్టర్ కందిమళ్ళ సాంబశివరావు, ప్రముఖ నాటక రచయిత, ఎపి సాంస్కృతిక శాఖ విశ్రాంత డైరెక్టర్ డాక్టర్ దీర్ఘాసి విజయభాస్కర్, ఎపి నాటక అకాడమి డైరెక్టర్ మందపాటి ఆంద్రేయ, గంటా అంజిబాబులు పాల్గొంటారు. సభా కార్యక్రమం ముగిసిన వెంటనే డాక్టర్ దీర్ఘాసి విజయభాస్కర్ రచన, గంగోత్రి సాయి దర్శకత్వంలో రూపుదిద్దుకున్న 'మహాపురుషుడు మండలి' నాటకాన్ని ప్రదర్శించనున్నారు.నిస్వార్థ ప్రజాసేవకు, నిరాడంబరత్వానికి నిలువెత్తు రూపమైన మండలి వెంకటకృష్ణారావు గారు 1926 ఆగస్టు 4న కృష్ణాజిల్లా పల్లెవాడలో జన్మించారు. 1942 క్విట్ ఇండియా ఉద్యమం ద్వారా ప్రజాజీవితంలోకి అడుగుపెట్టిన ఆయన, దివిసీమ ప్రాంతంలో వేలాది ఎకరాల భూములను సాగులోకి తెచ్చి ఎన్నో కుటుంబాలకు జీవనాధారం చూపారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా సేవలు అందిస్తూ విద్యా, సాంస్కృతిక రంగాల అభివృద్ధికి, ముఖ్యంగా 1975 ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహణలో ఆయన కీలక పాత్ర పోషించారు. 1977 దివిసీమ ఉప్పెన సమయంలో బాధితుల పునరావాసం కోసం ఆయన చేసిన అంకితభావంతో కూడిన సహాయక చర్యలు చిరస్మరణీయమైనవి. గాంధీ క్షేత్రం ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి, 1997 సెప్టెంబర్ 27న ఆయన పరమపదించారు. నిబద్ధత గల ఆయన ఆదర్శాలు తరతరాలకు స్ఫూర్తిదాయకమని, ఈ సాంస్కృతిక ప్రదర్శనకు కళాభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ధృతి సంస్థ కార్యదర్శి చాపల సుబ్రహ్మణ్యం కోరారు. ఈ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో కళ్ళం హరినాథరెడ్డి, చాపల సుబ్రహ్మణ్యం ,అంబటి మురళి,శీలం శ్రీనివాసరావు శ్రీమన్నారాయణ, గురజాల శ్రీనివాసరావు, వీరభద్ర రావు మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వరసిద్ధి వినాయక దేవస్థానంలో 4వ తేదీన సంకష్టహర చతుర్థి పూజలు



బాపట్ల నేటి శుభోదయజూన్ 2 :బాపట్ల పట్టణంలోని ప్రముఖ కూరగాయల మార్కెట్ వద్ద వేంచేసియున్న శ్రీ వరసిద్ధి వినాయక దేవస్థానంలో నాలుగోవ తేదీ గురువారం సంకష్టహర చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తుల కోసం ప్రత్యేక పూజా కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నారు. పట్టణ ప్రజల ఆరాధ్య దైవమైన ఈ గణనాథుని ఆలయంలో స్వామివారి అనుగ్రహం కోసం విశేష ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ పవిత్రమైన రోజున ఆలయంలో ప్రత్యేక పూజా సమయాలను అర్చకులు ప్రకటించారు. ఉదయం 8:30 గంటలకే స్వామివారికి శాస్త్రోక్తంగా ప్రాతః కాల అభిషేకము, విశేష అర్చనలు నిర్వహిస్తారు. అనంతరం స్వామివారిని దివ్యంగా అలంకరించి భక్తుల దర్శనార్థం ఉంచుతారు. అదేవిధంగా, సాయంత్రం 6:00 గంటలకు అత్యంత మహిమాన్వితమైన ప్రదోషకాల అర్చనలు, ప్రత్యేక హారతి కార్యక్రమాలు జరగనున్నాయి.హిందూ సంప్రదాయంలో సంకష్టహర చతుర్థికి ఎంతో విశిష్టత ఉంది. ఈ రోజున చతుర్థి తిథి అధిష్టాన దేవత అయిన శ్రీ మహాగణపతిని భక్తిశ్రద్ధలతో కొలిచినట్లయితే గృహంలో ఉన్నటువంటి కష్టములు, మానసిక సంకటములు, ఆటంకాలన్నీ నివారణ అవుతాయని భక్తుల నమ్మకం. బాపట్ల పట్టణ, పరిసర ప్రాంతాల భక్తులు తమ జీవితాల్లోని ఇబ్బందులు తొలగి సుఖసంతోషాలు కలగడానికి ఈ రోజున గణనాథుడిని దర్శించుకోవడం ఎంతో పవిత్రమైనదిగా భావిస్తారు.ఈ విశేష పర్వదినం సందర్భంగా కూరగాయల మార్కెట్ వద్ద శ్రీవరసిద్ధి వినాయక దేవస్థానంలో జరిగే పూజలలో తమ గోత్రనామాదులతో ప్రాతః కాల అభిషేకము మరియు ప్రదోషకాల అర్చనలు జరిపించుకోదలచిన భక్తులు ఆలయ ప్రాంగణంలో సంప్రదించాల్సిందిగా కోరుతున్నారు. భక్తులందరూ పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలను స్వీకరించి ఆ వినాయకుని కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు, అర్చకులు భక్తులకు సాదరంగా ఆహ్వానం పలుకుతున్నారు.

## పుట్టపర్తి అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని సీఎంను ప్రత్యేకంగా కోరిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

హంద్రీనీవా తొమ్మిదో ప్యాకేజీలో

భూములు కోల్పోయిన రైతులకు పరిహారం చెల్లించండి



విజయవాడ, (పుట్టపర్తి), నేటి శుభోదయ ::: పుట్టపర్తి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసి ప్రత్యేక సహకారం అందించాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడును కోరారు. విజయవాడలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో సీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే సింధూర రెడ్డి, నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. తాగునీరు, సాగునీరు, రహదారులు, మౌలిక వసతులు, పర్యాటక అభివృద్ధి హంద్రీనీవా సుజల స్రవంతి కాలువకు భూములు కోల్పోయిన రైతులకు పరిహారం వంటి అంశాలపై సమగ్ర వినతిపత్రాన్ని అందజేశారు.ఆమడగూరు, ఓడిచెరువు, నల్లమాడ మండలాల సమగ్ర తాగునీటి పథకానికి రూ.298 కోట్లు మంజూరు చేయాలని, అలాగే పుట్టపర్తి మున్సిపాలిటీలో ప్రతి ఇంటికి కుళాయిల ద్వారా సురక్షిత తాగునీరు అందించేందుకు రూ.80 కోట్లు కేటాయించాలని కోరారు. బుక్కపట్నం చెరువు ముంపు కారణంగా నష్టపోయిన పుట్టపర్తి, కొత్తచెరువు మండలాల రైతులకు తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ముఖ్యమంత్రిని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల ద్వారా నియోజకవర్గంలోని మౌలిక వసతుల అభివృద్ధికి రూ.14 కోట్లు మంజూరు చేయాలని కోరారు. పుట్టపర్తి--నల్లమాడ--ఓడిచెరువు--మహమ్మదాబాద్--కొక్కంటి క్రాస్ వరకు జాతీయ రహదారి మంజూరు చేయాలని, అలాగే హంద్రీ-నీవా నీటిని చెరువులకు అందించేందుకు 193 చెరువులు, రెండు రిజర్వాయర్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.పుట్టపర్తి, కొత్తచెరువు, బుక్కపట్నం మండలాలను అనుసంధానిస్తూ పర్యాటక అభివృద్ధికి



దోహదపడే విధంగా రింగ్ రోడ్డు నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే సింధూర రెడ్డి కోరారు. ఎమ్మెల్యే ప్రతిపాదించిన అభివృద్ధి కార్యక్రమాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించి అవసరమైన నిధులు మంజూరు చేసి పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ భేటీ పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధికి కొత్త ఊపునిచ్చేలా ఉండనుందని స్థానిక ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## లీలామహల్ సతీష్ బ్లాక్ మెయిలర్

- సినీ నిర్మాత నట్టి కుమార్ ఆరోపణ



( నేటి శుభోదయ జూన్ : 03 జగన్ ) విశాఖపట్నం డాబా గార్డెన్స్, (విశాఖ దక్షిణ)కొంత మంది మెగా ఫ్యామిలీ మీద కుట్ర అంటూ.... గతంలో హరి హర వీర మల్లు, ఇప్పుడు పెద్ది సినిమాలు ఆపాలని ప్రయత్నాలు చేసినా ఫలించలేదని ప్రముఖ నిర్మాత నట్టి కుమార్ పేర్కొన్నారు. ఆయన విశాఖ లోని ప్రెస్ క్లబ్ లో మంగళవారం మీడియాతో మాట్లాడారు. మన శంకర వర ప్రసాద్ సినిమాకి తొలి డిస్ట్రిబ్యూటర్ బత్తుల సత్య నారాయణ , అలియాస్ లీలా మహల్ సతీష్ తొలి డిస్ట్రి బ్యూటర్ అని గుర్తు చేశారు. ఆయన లీలా మహల్ థియేటర్ లీజుకు తీసుకుని నడుపుతున్నన్నారని తెలిపారు . దిల్ రాజు ఈ రెండు సినిమాలు ఆపేందుకు ప్రయత్నం చేశారని అన్నారు. తెలంగాణలో కూడా పెద్ది సినిమా విడుదల కాకుండా ఇష్యు చేసారని అన్నారు. చిత్ర పరిశ్రమలో నేనే రాజు నేనే మంత్రి అంటే కుదరదు కొత్త నీరు రావాల్సిందే అని స్పష్టం చేశారు. సినిమా హక్కుల కోసం అఖండ-2 సినిమా కోసం 2 కోట్లు ఇచ్చాను అన్నారు. సినిమాలు ఫ్లాప్ అయింది అన్నారు. అలాగే, మన శంకర్ వరప్రసాద్ సినిమా కోసం 3.5 కోట్లు , ఇంకో రెండు కోట్లు ఇచ్చాం మొత్తం మీద 5.57 కోట్లు ఇచ్చాం అన్నారు. కానీ, సతీష్ మధ్య లో సినిమా వదిలేసారు. దీంతో తానూ చిరు మన శంకర వర ప్రసాద్ సినిమా నిర్మాతలు సుష్మిత , సాహో గారపాటి తో ఒప్పందం చేసుకుని ఉత్తరాంధ్ర 6 జిల్లాలలో సినిమా విడుదల చేశాం అన్నారు. కొంత మంది 15 కోట్లు పెట్టు బడి పెట్టారు అన్నారు. దిల్ రాజు సంభాషణ ఆడియో లీక్ అయ్యిందని ఆయన మీడియాకి తెలిపారు. తమ అన్న పూర్ణా ఆఫీస్ 12 ఏళ్ల క్రితం తీసేసాం అని గుర్తు చేశారు. లీలా మహల్ సతీష్ దిల్ రాజు కి బకాయిలు ఉండి... మాకు సొమ్ము ఎగొట్టారు అని ఆరోపించారు. ఈ విషయం చిరు కి వివరించం అన్నారు. ఇతను ఉత్తరాంధ్ర లో చాలా మందిని మోసం చేశారు అని తెలిపారు. అలాగే, పూర్ణ మార్కెట్ లో వానపాములు షాప్ పేరిట డబ్బులు వసూలు చేసారు అన్నారు. ఆయన బ్లాక్ మెయిల్ చేస్తూ కొత్త వారిని ఫిల్మ్ ఇండస్ట్రీ కి రాకుండా చేస్తున్నారు అని వాపోయారు. ప్రభుత్వం కూడా కళ్ళు తెరవాలి అన్నారు. మాకు వారి నుంచి నోటీసు వచ్చింది చట్టాన్ని గౌరవిస్తాను అని పేర్కొన్నారు. లీలామహల్ థియేటర్ కోసం ఒక బ్యాంకు ను మోసం చేశారని ఆరోపించారు. అలాగే, 2024లో సతీష్ నిర్మాతలు బెల్లం కొండ సురేష్, సుంకర అనిల్ మీద ఫిర్యాదు లు.... చేసి బాకీ ఎగొట్టేందుకు ప్రయత్నాలు చేశారని అన్నారు. ఈ వివాదంలో ఇద్దరి వద్ద వున్న డాక్యుమెంట్లు పరిశీలించాలి. మని అంటే సివిల్ కేసు కాబట్టి కోర్టులో తేల్చుకోవాలి అన్నారు. కొన్ని సినిమాల కోసం 28 కోట్లు వసూలు చేసిన సతీష్ మీద న్యాయపరమైన చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. నిర్మాత దిల్ రాజు కి 7 కోట్లు బకాయిలు వున్నారు అని తెలిపారు. అయన గీతం విద్యార్థుల ను మోసం చేసారని అన్ని ఆధారాలు వున్నాయి అన్నారు. తాను విశాఖ వాసిని అని అయన గుర్తు చేశారు.

## విశాఖ నగరంలో నార్కోటిక్ డాగ్ సహాయంతో 06 కేజీల గంజాయి పట్టివేత



( నేటి శుభోదయ జూన్ : 03 విశాఖపట్నం ) డా. శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్., కమిషనర్ ఆఫ్ పోలీస్ మరియు అదనపు జిల్లా మెజిస్ట్రేట్ వారి ఆదేశాల మేరకు, ఆర్.ఐ (సెక్యూరిటీ వింగ్) వారి ఆధ్వర్యంలో డాగ్ స్క్వాడ్ బృందాలు వివిధ ప్రాంతాల్లో నిత్య తనిఖీలు నిర్వహిస్తున్నాయి. ఈ క్రమంలో పెందుర్తి రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో నార్కోటిక్ డాగ్ సహాయంతో 06 కిలోల గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. గంజాయి గుర్తించడంలో కీలక పాత్ర పోషించిన నార్కోటిక్ డాగ్ సీజర్ , డాగ్ హాండ్లర్ మరియు పోలీసు సిబ్బందిని సీపీ వారు అభినందించారు.

## నిర్మాణం మాది పేపర్ వర్కు వాళ్లది..

నిర్మాణదారుల వివరాల్ని సచివాలయ కార్యదర్శుల ద్వారా ఆరా తీస్తున్న 'ఎమ్మెస్సీ'లు!

పరువు పోతోందంటున్న కొంతమంది 'స్టాండింగ్ కౌన్సిల్' ప్రతినిధులు



( నేటి శుభోదయ జూన్ : 03 జగన్ విశాఖపట్నం ) దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టకోవాలనే భావనతో జీవీఎంసీలోని కొంతమంది 'స్టాండింగ్ కౌన్సిల్' పని చేస్తున్నారు. జీవీఎంసీలోని మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్' (ఎమ్మెసీ) నియామకంలో అనేక అక్రమాలు జరిగాయంటూ సీనియర్ న్యాయవాది పాకా సత్యనారాయన ఇప్పటికే కోర్టునాశ్రయించారు. రోస్టర్ పాయింట్లు, మహిళా రిజర్వేషన్ వంటివి పాటించకుండా అధికారులు, నేతలు తమకు నచ్చిన వారికే ఎమ్మెసీ పోస్టులు కట్టబెట్టారనే ఆరోపణలు కూడా బలంగా ఉన్నాయి. ఈ క్రమంలో తమ పదవి ఎప్పుడు పోతుందోనని భావిస్తున్న స్టాండింగ్ కౌన్సిల్ ప్రతినిధులు లంచాలకు అలవాటు పడుతున్నారని తెలిసింది. జీవీఎంసీ పరిధిలో ఉన్న 8జోన్లకు సంబంధించి విశాఖలోని 8మంది ఎమ్మెస్సీలున్నారు. జీవీఎంసీ ఆస్తుల్ని కాపాడడం, కోర్టు కేసుల నుంచి విముక్తి కలిగించడమే ఈ ఎమ్మెస్సీల పని. నిర్మాణదారులు అదనపు అంతస్తులు నిర్మింకుంటే తమకూ వాటాలివ్వాలని ఆయా జోన్ల పరిధిలో ఎమ్మెస్సీలు డిమాండ్ చేస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. నిర్మాణ వివరాలు సేకరించే సచివాల కార్యదర్శులకు ఎమ్మెస్సీలు ఫోన్ చేసి మా పరిస్థితేంటంటూఅడుగుతున్నట్టు తెలుస్తోంది. మీడియాల్లో వస్తున్న కథనాల ఆధారంగా స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు నేరుగా సచివాలయ కార్యదర్శులకు ఫోన్లు చేసి సమాచారం అడుగుతున్నారంట. జీవీఎంసీ 98వ వార్డులో జరుగుతున్న నిర్మాణాలకు సంబంధించి సమీప జోన్కు ప్రతినిధిగా ఉన్న ఒక ఎమ్మెస్సీ తనకు వివరాలు కావాలంటూ పోన్లు చేస్తున్నారని తెలిసింది. వాస్తవానికి ఈ వార్డు భీమిలి నియోజకవర్గ సచివాలయ పరిధిలోకి ఇటీవలే గతంలో జోన్-8 పరిధిలో ఉండే ఈ వార్డు విభజనలో భాగంగా ఇప్పుడు మధురవాడకు వెళ్లింది. దీంతో ఇక్కడి కొంతమంది సచివాలయ కార్యదర్శులు కూడా సహజంగానే భీమిలికి వెళ్లిపోవాల్సి వచ్చింది. అయినప్పటికీ అదనపు అంతస్తుల్లో తమ పరిస్థితేంటంటూ ఎమ్మెస్సీలు పాత జోన్ పరిధిలోని పలువురు కార్యదర్శుల్ని సంప్రదిస్తున్నట్టు తెలిసింది. విచిత్రం ఏంటంటే జీవీఎంసీ పరిధిలో ఈ సంప్రదాయం గతంలో లేదు. కానీ డబ్బే ప్రధానం అన్నట్టుగా మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ ప్రతినిధులు కూడా తమ వాటాలేంతంటూ అధికారులు, సిబ్బందిని ఆశ్రయిస్తుండడం ఇప్పుడు విశాఖలో కొత్త సంప్రదాయంగా వినవస్తోంది.

## బానిస కార్మిక వ్యవస్థ నిర్మూలన చట్టంపై అవగాహన



పుట్టపర్తి :- 'బానిస కార్మిక వ్యవస్థ నిర్మూలన చట్టం--1976'పై పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ అవగాహన సదస్సు నిర్వహించారు. మంగళవారం రూరల్ అండ్ ఎన్విరాన్‌మెంట్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఎస్. సతీశ్ కుమార్ , అడిషనల్ ఎస్పీ అంకితా సూరన , జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి రాజశేఖర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వెట్టి చాకిరీ, బాండెడ్ లేబర్, మానవ అక్రమ రవాణా వంటి సామాజిక దురాచారాల నిర్మూలనకు చట్టాలపై అవగాహనతో పాటు అన్ని శాఖల సమన్వయం, సమిష్టి కృషి అవసరమని పేర్కొన్నారు. బాధితులను గుర్తించి వారికి రక్షణ, న్యాయం, పునరావాసం కల్పించేందుకు పోలీసు శాఖ కట్టుబడి ఉందన్నారు.మహిళలు, పిల్లలు, మానవ అక్రమ రవాణా, వెట్టి చాకిరీ వంటి సున్నితమైన అంశాలకు సంబంధించిన కేసుల విచారణలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ , వన్ స్టాప్ సెంటర్లు, రెడ్స్ గుర్తింపు పొందిన స్వచ్ఛంద సంస్థలు, సంబంధిత కమిటీలతో సమన్వయం చేస్తూ చట్టబద్ధంగా చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. బీఎన్ఎస్ సెక్షన్ 85, 498ఏ వంటి కేసుల విచారణలోనూ నిర్దేశిత విధానాలను తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు.జిల్లాలో ఉపాధి కోసం విదేశాలకు వెళ్లే కొందరు వ్యక్తులు మోసాలకు గురవుతున్న సందర్భాలు ఉన్నాయని, అటువంటి పరిస్థితుల్లో బాధితుల రక్షణ కోసం భారత రాయబార కార్యాలయాలు, విదేశీ సంస్థలు, సంబంధిత ఏజెన్సీలతో సమన్వయం మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఎస్పీ తెలిపారు.జిల్లాలో ఆత్మహత్యల నివారణకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నట్లు కూడా వెల్లడించారు.అనంతరం ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ ఆఫ్టర్ కేర్ అధికారి ప్రియాంక, రెడ్స్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ భానుజా మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా, వెట్టి చాకిరీ, బాల కార్మిక వ్యవస్థ, సంబంధిత చట్టాలు, బీఎన్ఎస్ నిబంధనలు, కేసుల దర్యాప్తు విధానాలపై ప్రొజెక్టర్ ద్వారా ప్రజెంటేషన్ నిర్వహించి సీఐలు, ఎస్ఐలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు, అడిషనల్ ఎస్పీ అంకితా సూరన , జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి రాజశేఖర్ , న్యాయవాది మహేష్ , సైబర్ క్రైమ్ సీఐ గోపీనాథ్ రెడ్డి , ఎయిర్పోర్ట్ సి ఐ బొజ్జప్ప, డీసీఆర్బీ సీఐలు లక్ష్మీకాంత్ రెడ్డి , నరేందర్ రెడ్డి , ఆర్ ఈ డి ఎస్ ప్రతినిధులు, సీఐలు, ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# హీట్ బీటర్స్.. కూల్‌గా ఉంచే బెస్ట్ గాడ్జెట్స్!



వేసవిలో ఎండ ఎంత పెరిగినా, మిమ్మల్ని మాత్రం కూల్‌గా ఉంచే బెస్ట్ హెల్పర్సే ఈ చిన్న గాడ్జెట్స్! ఇవి వేసవి కాలంలో చాలా ఉపయోగపడతాయి. ధర కూడా కొంత తక్కువగానే ఉండటం గమనార్హం. వీటి గురించి మరిన్ని వివరాలు ఇక్కడ..

## చల్లని టచ్‌తో గ్లోయింగ్ స్కిన్!

వేసవిలో కూడా మీ ఫేస్ ఎప్పుడూ ఫ్రెష్‌గా, గ్లోయింగ్‌గా కనిపించాలని అనుకుంటున్నారా? అయితే ఈ చిన్న ఐస్ రోలర్ బ్యూటీ టూల్ మీ డైలీ స్కిన్ కేర్‌లో ఒక సూపర్ హెల్పర్ అవుతుంది. దీనిని ఫ్రిజ్‌లో కొద్దిసేపు పెట్టి, తర్వాత ముఖంపై నెమ్మదిగా రోల్ చేస్తే చల్లని థెరపీ లభిస్తుంది. ఇది ముఖానికి రిఫ్రెషింగ్ ఫీలింగ్ ఇచ్చి, పఫీనెస్ తగ్గించడంలో, స్కిన్ మరింత ఫ్రెష్‌గా కనిపించడంలో సహాయపడుతుంది. సిలికాన్‌తో తయారైన ఈ రోలర్ మళ్లీ మళ్లీ వాడుకునేలా డ్యూరబుల్‌గా డిజైన్ చేశారు. నీళ్లు లేదా గ్రీన్ టీ, రోజ్ వాటర్ లాంటి వాటితో ఫ్రీజ్ చేసి మీకు నచ్చిన విధంగా ఉపయోగించుకోవచ్చు. ధర కేవలం రూ. 140 మాత్రమే!


## మెడలోనే రక్షణ కవచం!

బయట అడుగు పెడితే చాలు... దుమ్ము, ధూళి, పొగతో ఊపిరి పీల్చుకోవడం ఇబ్బందిగా ఉందా? అయితే వేరబుల్ పోర్టబుల్ ఎయిర్ ప్యూరిఫైయర్ మీ దగ్గర ఉండాల్సిందే! ఇది మీ మెడలో ఉంటే చాలు, మీరు ఎక్కడికి వెళ్లినా చల్లని, స్వచ్ఛమైన గాలి మీ వెంటే ఉంటుంది! గాలిలోని అత్యంత సూక్ష్మమైన కాలుష్య కణాలను, పొగను సెకన్లలో తొలగించి, ఇది గాలిని 99 శాతం స్వచ్ఛంగా మారుస్తుంది. పైగా ఫిల్టర్ మార్చాల్సిన అవసరం లేకుండా సులభంగా వాడుకునేలా డిజైన్ చేశారు. ట్రావెల్‌లో, ఆఫీస్‌లో లేదా బయట ఎక్కువసేపు ఉండాల్సిన వారికి ఇది ఒక స్మార్ట్ సపోర్ట్. ధర కేవలం రూ. 3,200.

## కూల్‌గా గేమ్ ఆడండి!

వీడియో గేమ్స్ ఆడేటప్పుడు లేదా వీడియోలు ఎక్కువసేపు చూస్తుంటే ఫోన్ వేడెక్కి స్లో అవుతుందా? అయితే ఈ చిన్న 'ఫోన్ కూలర్' మీకు ఒక సూపర్ సొల్యూషన్. ఈ కూలర్‌ను ఫోన్‌కు జత చేస్తే చాలు, వేడి త్వరగా తగ్గించి ఫోన్‌ను కూల్‌గా ఉంచుతుంది. రెండు పవర్ మోడ్స్ ఉండటంతో అవసరానికి తగ్గట్టు కూలింగ్ లెవల్‌ను ఎంచుకోవచ్చు. గేమింగ్, వీడియో స్ట్రీమింగ్ లేదా లాంగ్ కాల్స్ సమయంలో ఇది మంచి సపోర్ట్‌గా ఉంటుంది. చిన్న సైజ్‌లో ఉండటం వల్ల ఫోన్ పట్టుకున్నప్పుడు ఏ అసౌకర్యం కలగదు. పైగా ఎక్కువ శబ్దం చేయకుండా నిశ్శబ్దంగా పనిచేస్తుంది. ధర కేవలం రూ. 1,100.

# తప్పుగా అర్థం చేసుకుంటున్నాయి!




కృత్రిమ మేధ (ఏఐ) రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని భావిస్తున్న తరుణంలో భారతీయ భాషల విషయంలో ప్రస్తుత ఏఐ టూల్స్ డొల్లతనాన్ని 'హుమిన్ ల్యాబ్స్' అధ్యయనం బట్టబయలు చేసింది. గూగుల్, ఓపెన్ ఏఐ వంటి అంతర్జాతీయ దిగ్గజాల మోడళ్లు సైతం భారతీయ భాషలను పాఠకులకు స్పష్టంగా తెలియజేయడం(ట్రాన్స్‌క్రిప్షన్)లో విఫలమవుతున్నాయని ఈ నివేదిక తెలియజేస్తోంది.

## మూడు పదాల్లో ఒకటి తప్పు

ఫిజికల్, వాయిస్ ఏఐ డేటా మౌలిక సదుపాయాల రంగంలో సర్వీసులు అందిస్తున్న హుమిన్ ల్యాబ్స్ అధ్యయనం ప్రకారం, ప్రసిద్ధ ఏఐ మోడళ్లు భారతీయ భాషలను వినేటప్పుడు ప్రతి మూడు పదాల్లో ఒకదాన్ని తప్పుగా అర్థం చేసుకుంటున్నాయి. ముఖ్యంగా భారతీయులు సహజంగా మాట్లాడే మిశ్రమ ప్రసంగం(ఇంగ్లీష్ంహిందీ లేదా మరేదైనా భాష ం ఇంగ్లీష్) విషయంలో ఈ సాధనాలు తడబడుతున్నాయి. వాక్యం మధ్యలో వచ్చే ఆంగ్ల పదాలను ఇవి పూర్తిగా వదిలేయడం లేదా తప్పుగా మార్చడం వల్ల అర్థం పూర్తిగా మారిపోతోంది. 'ప్రస్తుత ఏఐ ప్రొవైడర్లు ఇంటర్నెట్ డేటాతో శిక్షణ పొందిన సెట్లను ఉపయోగించి తమకు తామే మార్కులు వేసుకుంటున్నారు. కానీ గ్లోబల్ సౌత్ (భారత్ వంటి దేశాలు) వినియోగదారులు వాస్తవంగా ఎలా మాట్లాడుతారో ఈ గణాంకాలు ప్రతిబింబించవు. అసంబద్ధమైన వివరాలు చూసి సంస్థలు నిర్ణయాలు తీసుకోవడం ఆందోళనకరం' అని హుమిన్ ల్యాబ్స్ సహ వ్యవస్థాపకుడు మనీష్ అగర్వాల్ తెలిపారు.

## బెంచ్ మార్క్ స్కోర్లు

హుమిన్ ల్యాబ్స్ రూపొందించిన 'బ్రిడ్జ్' అనే గ్లోబల్ ఎవాల్యుయేషన్ బెంచ్ మార్క్ ద్వారా పలు సంస్థల పనితీరును విశ్లేషించారు.

| ఏఐ మోడల్ / ప్రొవైడర్ | సెమాంటిక్ గ్యాప్ స్కోర్ (కచ్చితత్వం) | ప్రస్తుత పరిస్థితి |
| --- | --- | --- |
| దీప్ గ్రామ్ నోవా-3 | 0.906 | ప్రస్తుతానికి అగ్రస్థానంలో ఉంది |
| సర్వం ఏఐ (సారస్ ఎ3) | 20.2% | గ్లోబల్ మోడళ్ల కంటే మెరుగైన 3వ స్థానం |
| ఓపెన్ ఏఐ | ద 0.4 | ఆశాజనకంగా లేదు |
| అమెజాన్ ట్రాన్స్ స్క్రైబ్ | 0.199 | అత్యంత బలహీనమైన ప్రదర్శన |

గమనిక: జెమిని 2.5 ఫ్లాష్, ఎలెవెన్ ల్యాబ్స్ వంటి టూల్స్ కూడా ఈ అధ్యయనంలో భాగంగా ఉన్నాయి.

## స్వదేశీ టూల్స్ మెరుగైనప్పటికీ.. సవాళ్లు తప్పవు

భారతీయ స్టార్టప్ 'సర్వం ఏఐ' రూపొందించిన సారస్ వీ3, గూగుల్ జెమిని, మైక్రోసాఫ్ట్ అజూర్ వంటి దిగ్గజాల కంటే మెరుగైన ఫలితాలను చూపడం విశేషం. వర్డ్ ఎర్రర్ రేట్ (డబ్ల్యూఈఆర్) పరంగా ఇది 20.2 శాతంతో మూడో స్థానంలో నిలిచింది. అయితే, మిశ్రమ ప్రసంగం విషయానికి వస్తే ఇది కూడా 0.588 స్కోరులో నిలిచింది.

## వర్డ్ ఎర్రర్ రేట్ కొలమానం సరిపోదు

పరిశ్రమలో సాధారణంగా వాడే వర్డ్ ఎర్రర్ రేట్ భారతీయ భాషల వైఫల్యాలను పట్టుకోవడంలో విఫలమవుతోందని హుమిన్ ల్యాబ్స్ సహ వ్యవస్థాపకుడు ఇశాంక్ గుప్తా అభిప్రాయపడ్డారు. 'ఇంగ్లీష్ ఫోనాలజీ(భాషలో అర్థాన్ని ఎలా మారుతుంది అనే అంశాలను అధ్యయనం చేసే శాస్త్రాన్నే ఫోనాలజీ అంటారు) కోసం రూపొందించిన స్కోరింగ్ సిస్టమ్‌తో ఇండిక్ భాషలను మదింపు చేయడం సరికాదు. హిందీలో రాణించిన మోడల్ తెలుగులోనో, తమిళంలోనో రాణించాలని లేదు' అని ఆయన పేర్కొన్నారు.

# భారత్ 'మిషన్ దృష్టి' సక్సెస్: ప్రశంసలు కురిపించిన మస్క్!

బెంగళూరుకు చెందిన స్టార్టప్ గెలాక్సీఐ రూపొందించిన 'మిషన్ దృష్టి' ఉపగ్రహ ప్రయోగం విజయవంతమైంది. ఈ విజయంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించగా.. ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కూడా అభినందనలు తెలిపారు. కాలిఫోర్నియా నుంచి స్పేస్‌ఎక్స్ ఫాల్కన్ 9 రాకెట్ ద్వారా మిషన్ దృష్టి ఉపగ్రహాన్ని ప్రయోగించారు. ఇది ప్రపంచంలోనే మొదటి 'ఆప్టోసార్' శాటిలైట్‌గా గుర్తింపు పొందింది. ఇది ఎలక్ట్రో ఆప్టికల్ , సింథటిక్ అపర్చర్ రాడార్ సాంకేతికతల కలయికతో రూపొందింది. జూూ సిస్టమ్ ద్వారా.. స్పష్టమైన, వాతావరణంలోని హై క్వాలిటీ ఫోటోలను పొందవచ్చు. ూూ= సాంకేతికత ద్వారా వర్షం, మబ్బులు, రాత్రి వంటి ప్రతికూల పరిస్థితుల్లో కూడా సమాచారాన్ని సేకరించవచ్చు. ఈ రెండు టెక్నాలజీలు కలిసి ఉండటం వల్ల.. భూమి పరిశీలనలో ఉన్న పరిమితులను అధిగమించవచ్చని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల వ్యవసాయం, రక్షణ, విపత్తు నిర్వహణ, సముద్ర పర్యవేక్షణ, మౌలిక వసతుల ప్రణాళిక వంటి అనేక రంగాలకు ఉపయోగకరమైన డేటా లభిస్తుంది. ప్రధాని నరేంద్ర మోదీ.. ఈ ప్రాజెక్ట్‌ను భారత యువత ప్రతిభకు నిదర్శనంగా పేర్కొన్నారు. దేశ అభివృద్ధికి సాంకేతికత ఎంత ముఖ్యమో ఈ ప్రాజెక్ట్ స్పష్టంగా చూపిస్తుందని అన్నారు. భారత అంతరిక్ష సంస్థలతో పాటు ప్రైవేట్ రంగం కూడా ముందుకు రావడం దేశానికి మరింత బలం చేకూరుస్తోంది. భవిష్యత్తులో.. గెలాక్స్ఐ సంస్థ ఈ వ్యవస్థను మరింత విస్తరించి 2030 నాటికి 10 ఉపగ్రహాల సమూహాన్ని ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీని ద్వారా భారతదేశం స్వంతంగా బలమైన భూ పరిశీలన వ్యవస్థను నిర్మించుకోవాలని భావిస్తోంది.

# 100 డాలర్లు దాటేసిన బ్యారెల్ ధర

- మన చమురు కంపెనీలకు రోజుకు రూ.1,000 కోట్ల నష్టం
- ఎంతోకాలం దీన్ని భరించలేవంటూ ఆర్బీఐ గవర్నర్ వార్నింగ్
- పెట్రోల్, డీజిల్ జాగ్రత్తగా వాడాలని ఇప్పటికే ప్రధాని సూచన
- ఇప్పటిదాకా భారాన్ని జనంపై మోపకుండా వచ్చిన కేంద్రం
- ధరలు పెరిగితే వాహనదారులకే కాదు.. అందరికీ ఇబ్బందే
- కూరగాయల నుంచి నిత్యావసరాల వరకూ అన్నీ పెరిగే అవకాశం
- కంపెనీల లాభాలు తగ్గుతాయి కనుక షేర్ మార్కెట్‌కూ కష్టాలే
- ద్రవ్యోల్బణం పెరిగి.. ఈఎంఐలు కూడా ఖరీదయ్యే అవకాశం
- సామాన్యులు జాగ్రత్తగా ప్లాన్ చేసుకోవాలంటున్న నిపుణులు




(రమణమూర్తి మంథా): ఇరాన్ యుద్ధం తాత్కాలికంగా ఆగినా.. హార్మూజ్ జలసంధిలో మొదలైన చమురు సరఫరా సంక్షోభం ఇంకా మండుతూనే ఉంది. ఫలితం... అంతర్జాతీయంగా ముడి చమురు ధర బీభత్సంగా పెరుగుతోంది. బ్యారెల్ ధర 100 డాలర్లు దాటేసింది. ఈ ప్రభావం పెట్రోలు బంకులతో ఆగిపోదు. ప్రతి ఇంట్లోకీ చొరబడుతుంది. వాహనాలు లేనివారిక్కూడా కష్టాలు తప్పవు. ఎందుకంటే మనకు అవసరమైన ముడి చమురులో 85--90 శాతం దిగుమతుల ద్వారా వస్తున్నదే. ధర పెరగటం వల్ల దిగుమతుల బిల్లు పెరిగి.. మన డాలర్ల నిల్వలు తరిగిపోతున్నాయి. దీంతో డాలర్ విలువ మరింత పెరుగుతూ రూపాయి పతనమవుతోంది. ఇదో వలయం. దీనిలో చిక్కి విలవిల్లాడుతున్న దేశాన్ని కాస్త గాడిన పెట్టడానికి బంగారం కొన్నాళ్లు కొనవద్దని, ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని, వర్క్‌ఫ్రమ్ హోమ్ చేయాలని ప్రధాని మోదీ సూచించారు. తనవంతుగా బంగారం కొనుగోళ్లను తగ్గించడానికి దిగుమతి సుంకాన్ని 6 నుంచి 15 శాతానికి పెంచేశారు. పెట్రో ధరలూ పెరగవచ్చున్న సంకేతాలున్నాయి. ఈ నేపథ్యంలోనే.. ముడిచమురు సామాన్యుల జీవితంలో ఎలాంటి మార్పులు తేబోతున్నదో వివరించేదే ఈ ప్రత్యేక కథనం..

## అన్నింటిపై ప్రభావం..

సామాన్యుడికి మొదట కనిపించేది పెట్రోల్, డీజిల్ ధరలు పెరగటమే!. నిజానికి సంక్షోభం మొదలయ్యాక ఇప్పటిదాకా కేంద్ర ప్రభుత్వం, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ఈ భారాన్ని తామే మోస్తున్నాయి తప్ప జనంపై మోపలేదు. చమురు కంపెనీలు రోజుకు సుమారు రూ.1,000 కోట్ల నష్టాన్ని భరిస్తున్నట్లు కేంద్ర పెట్రోలియం మంత్రి హర్దీప్‌సింగ్ పూరీ చెప్పకనే చెప్పారు. ఇదే పరిస్థితి కొనసాగితే పెట్రోల్, డీజిల్ ధరల పెంపు తప్పదని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా చెప్పారు. అదే జరిగితే..

## అన్నిరకాల ప్రయాణ ఖర్చులు పెరుగుతాయి..

బైక్‌పై, కార్లపై ఆఫీసుకెళ్లేవారికి నెల ఖర్చు పెరుగుతుంది
ఆటో, క్యాబ్ చార్జీలు పెరుగుతాయి
బస్సు చార్జీలు కూడా పెరిగే అవకాశం ఉంటుంది
కూరగాయలు, నిత్యావసరాలు కూడా...


డీజిల్ ధర పెరిగితే రైతు ఖర్చు పెరుగుతుంది. ఎందుకంటే.. ట్రాక్టర్లు డీజిల్‌పైనే నడుస్తాయి. బోర్లు, నీటి పంపులు ఇంధనంపై ఆధారపడతాయి. ఎరువుల తయారీ ఖర్చు పెరుగుతుంది. రవాణా ఖర్చు భారీగా పెరుగుతుంది. దీంతో కూరగాయలు, ఇతర నిత్యావసరాల సరుకుల ధరలు పెరుగుతాయి. పాల ధరలు పెంచుతున్నట్లు ఇప్పటికే కొన్ని కంపెనీలు ప్రకటించాయి. రవాణా ఖర్చు పెరగటమనేది ప్రతి వస్తువు ధరనూ ప్రభావితం చేస్తుంది.

## ఎల్పీజీ, హోటల్ బిల్లులు కూడా పెరుగుతాయి

దేశానికి అవసరమైన ఎల్పీజీలో అత్యధిక భాగం దిగుమతుల ద్వారా వస్తున్నదే. సరఫరా ఇబ్బందుల వల్ల అంతర్జాతీయ గ్యాస్ ధరలు పెరిగాయి. దీంతో ఇప్పటికే కమర్షియల్ సిలిండర్ ధరలను కేంద్రం ఏకంగా 30 శాతానికి పైగా పెంచేసింది. ఇళ్లలో వాడే సాధారణ సిలిండర్లు ఇప్పటికీ ఏజెన్సీల నుంచి సకాలంలో సరఫరా కావటం లేదు. ఈ గ్యాస్ ఇబ్బందులతో.. ఇప్పటికే చాలా టిఫిన్ సెంటర్లతో సహా రెస్టారెంట్లు, హోటళ్లు ధరలను పెంచేశాయి. ఇళ్లలో వండి సరఫరా చేసే హోమ్ కిచెన్‌లు కూడా మెనూను తగ్గించేయడంతో పాటు ధరలను స్వల్పంగా పెంచి ఈ ఇబ్బందిని తట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి.

## విమాన టికెట్ల ధరలూ నింగిలోకి..

విమానాల్లో వాడే జెట్ ఫ్యూయల్ (ఏటీఎఫ్) కూడా క్రూడ్ ఆయిల్ నుంచే వస్తుంది. కాబట్టి విమాన కంపెనీలు తమపై పడ్డ భారాన్ని అంతిమంగా ప్రయాణికుడిపైనే వేస్తాయి. ఫలితంగా ట్రావెల్ ప్యాకేజీలు ఖరీదవుతాయి. టూరిజం రంగంపై ప్రభావం పడుతుంది. ఈ ప్రభావం వల్ల హోటల్ పరిశ్రమ కూడా ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశాలుంటాయి. కొన్ని ఎయిర్‌లైన్స్ ఇప్పటికే తాము విమానాలు నడిపే రూట్లను తగ్గించేశాయి. ధరలనూ పెంచవచ్చున్న సంకేతాలిస్తున్నాయి.



## రూపాయి విలువ పడిపోతుంది

కేంద్ర ప్రభుత్వం చమురును డాలర్లలో కొంటుంది. క్రూడ్ ధర పెరిగితే ఎక్కువ డాలర్లు అవసరం అవుతాయి. అప్పుడు ఉన్న డాలర్లను (ఫారెక్స్ నిల్వలు) వెచ్చించటంతో పాటు కొత్త డాలర్లు కొనాల్సి ఉంటుంది. డాలర్‌ను కొంటూ ఉంటే దాని విలువ పెరిగిపోతూ.. మనం వెచ్చించే రూపాయి విలువ పడిపోతూ ఉంటుంది. ఇప్పుడు రూపాయి కనిష్ట స్థాయిలకు చేరటానికి ఇదే కారణం.

## ఈఎంఐలు పెరగొచ్చు!

ముడిచమురు వల్ల అన్ని ధరలూ పెరిగితే... ద్రవ్యోల్బణం పెరిగినట్లే. ద్రవ్యోల్బణం పెరుగుతున్నప్పుడు దాన్ని నియంత్రించడానికి రిజర్వు బ్యాంకు వడ్డీ రేట్లను తగ్గించకుండా జాగ్రత్తపడుతుంది. ఒకవేళ వడ్డీ రేట్లు పెంచితే తదనుగుణంగా హోమ్ లోన్ ఈఎంఐలు పెరిగే అవకాశం ఉంటుంది. పైపెచ్చు వ్యాపార రుణాలు ఖరీదవుతాయి. వినియోగం మందగిస్తుంది. ఇది మళ్లీ ఆర్థిక మందగమనానికి దారితీస్తుంది.

## స్టాక్ మార్కెట్ షేక్

చమురు ధరల కారణంగా సామాన్యులకు మాదిరిగానే కంపెనీలకూ ఖర్చులు పెరుగుతాయి. దీంతో లాభాలు తగ్గుతాయి. విదేశీ ఇన్వెస్టర్లు ఇక్కడ సరిగ్గా లాభాలుండవేమోనన్న భయాలతో పెట్టుబడుల్ని వెనక్కి తీసుకుంటారు. దీంతో షేర్లు పతనమవుతాయి. ఈ ఏడాది ఇప్పటికే విదేశీ ఇన్వెస్టర్లు రికార్డు స్థాయిలో పెట్టుబడుల్ని వెనక్కి తీసుకోవటం తెలిసిందే.

నోట్: పర్యాటక ప్రదేశాలు ఎక్కువగా ఉండటం, వాహనాల రద్దీ వంటి కారణాల వల్ల ఆయా రాష్ట్రాల్లో పెట్రోలు లేదా డీజిల్ వినియోగం ఎక్కువగా ఉంది. బిహార్ దేశంలోనే అత్యంత తక్కువగా పెట్రోలు (3 లీటర్లు), డీజిల్(6 లీటర్లు) వినియోగిస్తోంది.

## కంపెనీలకు తిప్పలు

చమురు ధరలు పెరిగితే ఎక్కువగా పెయింట్స్, సిమెంట్, కెమికల్స్, ఎయిర్‌లైన్స్, లాజిస్టిక్స్ రంగాలు దెబ్బతింటాయి. అయితే ఆయిల్ ఎక్స్‌ప్లోరేషన్ కంపెనీలు, కొన్ని ఎగుమతి సంస్థలు లాభపడే అవకాశం ఉంది. కాకపోతే ఇలా లాభపడే సంస్థలతో పోలిస్తే ఇబ్బందిపడే సంస్థలే ఎక్కువ.

## ప్రభుత్వానికి ఇబ్బందులు..

చమురు ధరలు పెరిగితే ప్రభుత్వానికి ఆప్షన్లు చాలా తక్కువ ఉంటాయి. అయితే ధరలు పెంచాలి..లేదంటే పన్నులు తగ్గించాలి. ఈ రెండూ కాదంటే చమురు కంపెనీల నష్టాల్ని తానే భరించాలి. ఈ మూడింట్లో ఏది చేసినా కష్టమే. ధరలు పెంచితే ప్రజల్లో వ్యతిరేకత పెరగవచ్చు. పన్నులు తగ్గించినా, కంపెనీల నష్టాలను తాను భరించినా తన ఆర్థిక పరిస్థితి దెబ్బతినవచ్చు.

## ఉపశమనం కలిగిస్తున్న అంశాలివే...

ఇరాన్ యుద్ధం కారణంగా హార్మూజ్ జలసంధి ద్వారా సరఫరా ఆగిపోయింది. దీంతో భారత్ రష్యా నుంచి భారీగా చమురు కొనుగోలు చేస్తోంది. ఇది కొంత ఉపశమనం ఇస్తోంది.

మన దేశం ప్రపంచంలోని అతిపెద్ద రిఫైనింగ్ దేశాల్లో ఒకటి. అందుకే సరఫరా నిర్వహణలో కొంత వెసులుబాటు ఉంది.


ప్రస్తుతానికి మన దేశానికున్న ఫారెక్స్ నిల్వలు రక్షణ కవచంలా పనిచేస్తున్నాయి.

## సామాన్యులు చేయాల్సిందేంటి?

అవసరం లేని ప్రయాణాలు తగ్గించుకోవాలి
కుటుంబ బడ్జెట్‌ను ముందే ప్లాన్ చేసుకోవాలి
ఈఎంఐల విషయంలో జాగ్రత్తగా ఉండాలి
సిప్‌లు, బంగారం, డిఫెన్సివ్ పెట్టుబడులపై దృష్టి పెట్టాలి
పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని దృష్టిలో పెట్టుకుని ఖర్చులు నియంత్రించుకోవాలి

# టెలికాం ఫిర్యాదుల పరిష్కారానికి కొత్త నిబంధనలు

**4వ సవరణ, నియమ నిబంధనల ముసాయిదా విడుదల చేసిన ట్రాయ్**
**గతంలో ఐవీఆర్ కాల్స్ ద్వారా ఫిర్యాదులు, పరిష్కారంకు జాప్యం**
**చాట్‌బాట్‌లు, యాప్‌ల ద్వారా ఇక వేగవంతమైన పరిష్కారం**




న్యూఢిల్లీ: ఫోన్ కాల్స్ డ్రాప్ అవుతున్నాయా? డేటా స్పీడ్ రావడం లేదా? బిల్లుల్లో తప్పులున్నాయా? ఇకపై ఇలాంటి టెలికాం ఫిర్యాదుల పరిష్కారం కోసం గంటల తరబడి కస్టమర్ కేర్ ప్రతినిధి కోసం వేచి చూడాల్సిన అవసరం లేదు. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) ప్రతిపాదించిన 'టెలికాం వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార (నాల్గవ సవరణ) నిబంధనలు--2026' వినియోగదారుడికి మరింత ఉపశమనం ఇవ్వనున్నాయి. ఇందుకు సంబంధించిన నిబంధనలను విడుదల చేసినట్లు గురువారం కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ ప్రకటనలో తెలిపింది.

## గతంలో నిమిషాల కొద్దీ వెయిటింగ్

నెట్‌వర్క్ సమస్యలు, డేటా సమస్యల పరిష్కారం కోసం గతంలో ఫిర్యాదు చేయాలంటే కేవలం కాల్ సెంటర్‌కు ఫోన్ చేయడం లేదా ఎస్ఎంఎస్ పంపడం మాత్రమే ప్రధాన మార్గాలుగా ఉండేవి. ఫిర్యాదు చేసిన తర్వాత దాని పరిస్థితి ఏమిటో తెలుసుకోవడానికి కస్టమర్ కేర్‌కు మళ్లీ మళ్లీ ఫోన్ చేయాల్సిన అవసరం ఉండేది. ఓ పక్క పరిష్కారం కాకపోవడం, మరోపక్క ఫిర్యాదు నమోదు అయ్యిందో లేదో తెలుసుకునేందుకే గంటల కొద్దీ ఐవీఆర్ కాల్‌లో వెయిట్ చేయాల్సి వచ్చేది. చేసిన ఫిర్యాదు ఎన్ని రోజులకు పరిష్కారం అవుతుందో తెలియని పరిస్థితులు ఉండేవి.

## కొత్త నిబంధనలు ఇలా

కొత్త నిబంధనల ప్రకారం.. ప్రతి టెలికాం కంపెనీ తప్పనిసరిగా తమ మొబైల్ యాప్, అధికారిక వెబ్‌సైట్, ఏఐ ఆధారిత చాట్‌బాట్‌ల ద్వారా ఫిర్యాదులను స్వీకరించాలి. వినియోగదారుడు ఏ మాధ్యమం ద్వారా ఫిర్యాదు చేసినా, దానికి ఒకే విధమైన 'యూనిక్ ఫిర్యాదు నెంబర్‌ను కేటాయించాలి. రియల్ టైమ్ ట్రాకింగ్ ద్వారా మనం చేసిన ఫిర్యాదు ఏ దశలో ఉందో తెలుసుకోవచ్చు. కస్టమర్ కేర్‌కు మళ్లీ ఫోన్ చేయాల్సిన అవసరం లేకుండా.. ఆన్--లైన్ పోర్టల్ లేదా యాప్ ద్వారా ఫిర్యాదు ఏ దశలో ఉంది, ఎవరు పర్యవేక్షిస్తున్నారు, ఎప్పటిలోపు పరిష్కారం అవుతుంది అనేది లైవ్ స్టేటస్ ద్వారా చూసుకోవచ్చు.

## పరిష్కార ప్రక్రియ మరింత పటిష్టం

ముసాయిదా నిబంధనల ప్రకారం పరిష్కార ప్రక్రియను మరింత పటిష్టం చేశారు. మొదటి దశలో.. వినియోగదారుడు చేసిన ఫిర్యాదును నిర్ణీత గడువులోపు పరిష్కరించాలి. ఒకవేళ ఇక్కడ పరిష్కారం లభించకపోయినా లేదా కంపెనీ ఇచి?చన సమాధానం నచ్చకపోయినా వెంటనే తదుపరి దశకు వెళ్లవచ్చు. ఇక రెండవ దశలో.. అప్పిలేట్ అథారిటీ వద్ద అప్పీల్ చేసుకునే విధానాన్ని ఇప్పుడు మరింత సులభతరం చేశారు. వినియోగదారులకు స్పష్టతనిచ్చేలా, ఎటువంటి గందరగోళం లేకుండా అప్పీల్ ఫారమ్‌లను డిజిటల్‌గా అందుబాటులో ఉంచుతారు.

## ఆటోమేటెడ్ అలర్ట్స్ -- రిమైండర్స్

ఫిర్యాదు నమోదు కాగానే వినియోగదారుడికి ఎస్ఎంఎస్ లేదా ఈమెయిల్ ద్వారా నిర్ధారణ సందేశం రావడంతో పాటు, పరిష్కార గడువు ముగిసేలోపు కంపెనీ ప్రతినిధులు వినియోగదారుడిని సంప్రదించేలా ఆటోమేటెడ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయాలని ట్రాయ్ సూచించింది. జవాబుదారీతనంలో భాగంగా.. ఫిర్యాదుల పరిష్కారంలో విఫలమైనా లేదా నిబంధనలు ఉల్లంఘించినా టెలికాం ఆపరేటర్లపై కఠిన చర్యలు తీసుకునేలా ట్రాయ్ ఈ సవరణలో నిబంధనలను పొందుపరిచింది. కంపెనీలు తమ వద్ద నమోదైన ఫిర్యాదులు, పరిష్కరించిన కేసులు, పెండింగ్‌లో ఉన్న వాటిపై త్రైమాసిక నివేదికలను బహిరంగపరచాల్సి ఉంటుంది.

## కేరళకు రుతుపవనాలు !



న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా భానుడి భగభగలకు, తీవ్రమైన ఎండలతో అల్లాడుతున్న ప్రజలకు భారత వాతావరణ శాఖ (ఐఎండి)చల్లని కబురు అందించింది. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ముందస్తుగానే దేశాన్ని పలకరించనున్నట్లు ఒక ప్రకటనలో వెల్లడించింది. మే 26వ తేదీన రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. సాధారణంగా ప్రతి ఏటా జూన్ 1వ తేదీన రుతుపవనాలు కేరళలోకి ప్రవేశిస్తాయి. అయితే ఈసారి అంతకంటే ముందే, అంటే మే 26నే ఇవి రానున్నట్లు వాతావరణ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. అయితే ఈ అంచనాకు నాలుగు రోజులు ముందు లేదా వెనుక (మే 22 నుంచి మే 30 మధ్య) రుతుపవనాలు ప్రవేశించే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు తెలిపారు. కేరళలో ప్రవేశించిన అనంతరం ఇవి క్రమంగా ఉత్తరం వైపుగా కదులుతూ దేశవ్యాప్తంగా విస్తరిస్తాయి. దీంతో దేశంలో జూన్ నుంచి సెప్టెంబర్ వరకు కొనసాగే నైరుతి రుతుపవనాల (వర్షాకాలం) సీజన్ ప్రారంభమౌతుంది. గతేడాది మే 24న రుతుపవనాలు ప్రారంభమైన సంగతి తెలిసిందే.

## వచ్చే ఏడాది నుండి ఆన్ లైన్ లో నీట్ పరీక్ష



న్యూఢిల్లీ : వచ్చే ఏడాది నుండి నీట్-యుజి పరీక్షను పూర్తిగా ఆన్ లైన్ లో (కంప్యూటర్ ఆధారితంగా) నిర్వహిస్తామని విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పేర్కొన్నారు. నీట్-యుజి ప్రశ్నా ప్రతాల లీకేజీకి ప్రధాన కారణం ఓఎంఆర్ షీట్స్ ( ఆప్టికల్ మార్క్డ్ రికగ్నిషన్ ) అని చెప్పుకొచ్చారు. నీట్ పరీక్షపై శుక్రవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఓఎంఆర్ షీట్స్ కారణంగానే లీకేజీ జరుగుతోందని, పారదర్శకతను నిర్ధారించడానికి, వచ్చే ఏడాది నుండి నీట్-యుజీ పరీక్షను ఆన్ లైన్ లో నిర్వహిస్తామని అన్నారు. విద్యార్థుల కష్టాన్ని ప్రభుత్వం గౌరవిస్తుందని అన్నారు. అలాగే నీట్ పరీక్షను నేషనల్ టెస్టింగ్ ఏజన్సీ (ఎన్ టి ఎ) జూన్ 21న నిర్వహిస్తుందని అన్నారు. ఈ పరీక్షకు సంబంధించిన అవకతవకలపై సిబిఐ సమగ్ర విచారణ జరుపుతుందని అన్నారు. ఇటువంటి అవకతవకలు మరోసారి జరగనివ్వమని, విద్యార్థులు చెల్లించిన ఫీజులను వాపసు ఇస్తామని అన్నారు. మరోసారి పరీక్ష రాసే విద్యార్థులు ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని అన్నారు. విద్యార్థులు తమకు నచ్చిన పరీక్ష కేంద్రాన్ని ఎంచుకునేందుకు కూడా ఎన్ టిఎ అనుమతిస్తుందని అన్నారు. అయితే ఎన్ టి ఎను రద్దు చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే.

## అదానీ విడుదల కోసమే ప్రధాని అమెరికాతో వాణిజ్య ఒప్పందం



న్యూఢిల్లీ : బిలీయనీర్ వ్యాపారవేత్త అదానీ విడుదల కోసం బేరం కుదుర్చుకునేందుకే ప్రధాని మోడీ అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై సంతకం చేశారని లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ శుక్రవారం విమర్శించారు. అదానీ లంచాన్ని దాచిపెట్టారని ఆరోపిస్తూ దాఖలైన వ్యాజ్యాన్ని పరిష్కరించుకోవడానికి అమెరికా అంగీకరించిందన్న వార్తలు వెలువడిన అనంతరం రాజీపడిన ప్రధాని మోడీ వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోలేదు.. కానీ అదానీ కోసం బేరసారాలు సాగించారు అని రాహుల్ ఎక్స్ లో విమర్శించారు. భారతదేశంలోని తన కంపెనీ భారీ సౌరప్రాజెక్టును లంచం ఇచ్చి దక్కించుకునేందుకు పెట్టుబడి దారులను మోసం చేశారనే ఆరోపణలపై అదానీకి వ్యతిరేకంగా దాఖలైన వ్యాజ్యాన్ని పరిష్కరించుకునేందుకు అమెరికా ప్రభుత్వం అంగీకరించిందని గురువారం ప్రచురించిన కోర్టు పత్రాల ప్రకారం తెలిసింది. ఈ నివేదికపై కాంగ్రెస్ కమ్యూనికేషన్ ప్రతినిధి జైరాం రమేష్ స్పందించారు. అమెరికా చేసిన దోపిడీకి, పూర్తిగా ఏకపక్ష భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందానికి ప్రదాని ఎందుకు అంగీకరించారో ఇప్పుడు స్పష్టమైందని అన్నారు. జాతీయ ప్రయోజనాల కోసం కాకుండా, అధ్యక్షుడు ట్రంప్ బెదిరింపుల మేరకు ప్రధాని 2025 మే 10న ఆపరేషన్ సింధూర్ ను ఎందుకు ఆకస్మికంగా నిలిపివేశారో కూడా స్పష్టమౌతుంది. మోదానిపై ఉన్న అవినీతి ఆరోపణలన్నింటికీ ట్రంప్ ప్రభుత్వం ఉపసంహరించుకోబోతుందని సమాచారం అని ఎక్స్ లో పేర్కొన్నారు. ప్రధాని ఇంకెంతగా రాజీపడతారని ప్రశ్నించారు. 2024 చివరలో దాఖలు చేసిన వ్యాజ్యంలో, అదానీ గ్రూప్ చైర్మన్ అదానీ, అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ లో డైరెక్టర్ గా ఉన్న అతని మేనల్లుడు సాగర్ అదానీ, 2020-2024 మధ్య కాలంలో, 20 ఏళ్లలో 2 బిలియన్ డాలర్ల లాభాన్ని ఆర్జించే అవకాశం ఉన్న నిబంధనలతో లాభదాయకమైన సౌర విద్యుత్ సరఫరా కాంట్రాక్టులను పొందేందుకు భారత ప్రభుత్వ అధికారులకు సుమారు 265 మిలియన్ డాలర్లు లంచాలు చెల్లించేందుకు అంగీకరించారని సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ కమిషన్ ఆరోపించింది. లంచాన్ని కప్పిపుచ్చి తప్పుడు, తప్పుదారి పట్టించే ప్రకటనల ఆధారంగా, అదానీ గ్రూప్ అమెరికా సంస్థలతో సహా పలు సంస్థల నుండి 2 బిలియన్ డాలర్ల రుణాలు, బాండ్లను సమీకరించిందని వ్యాజ్యంలో పేర్కొంది.ు

## భోజ్ శాల కట్టడం ఆలయ సముదాయం



భోపాల్ : థార్ జిల్లాలోని వివాదాస్పద భోజ్ శాల/కమల్ మౌలా మసీదు కట్టడం ఆలయ సముదాయంగా మధ్యప్రదేశ్ హైకోర్టు ప్రకటించింది. భోజ్ శాల ప్రాంగణంలో ముస్లింలు శుక్రవారం ప్రార్థనలు చేసుకోవడానికి అనుమతించిన 2003 నాటి ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా (ఎఎస్ఐ) ఉత్తర్వును కూడా రద్దు చేసింది. మసీదు నిర్మాణం కోసం జిల్లాలో ప్రత్యేక భూమిని కేటాయించేందుకు ముస్లిం కమ్యూనిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించాలని సూచించింది. భోజ్ శాలలో సంస్కృత బోధనా కేంద్రం, సరస్వతి దేవీ ఆలయం ఉన్నట్లు గుర్తించామని కోర్టు పేర్కొంది. ఆలయం నిర్వహణ కోసం కేంద్రం ఎఎస్ఐ సూచనలు తీసుకోవాలని తెలిపింది. థార్ జిల్లాలో ఎఎస్ఐ సంరక్షణలో ఉన్న కట్టడంపై వివాదం నెలకొన్న సంగతి తెలిసిందే. హిందువులు ఈ కట్టడాన్ని సరస్వతి దేవీ ఆలయంగా పేర్కొనగా, ముస్లిం వర్గం కమల్ మౌలా మసీదుగా పిలుస్తుండగా, జైనులు మధ్యయుగపు జైన దేవాలయంగా, గురుకులంగా వాదిస్తున్నారు. భోజ్ శాల కట్టడంపై వివాదం చెలరేగిన తర్వాత, 2003 ఏప్రిల్ 7న హిందువులు ప్రతి మంగళవారం పూజలు చేసుకునేందుకు, ముస్లింలు ప్రతి శుక్రవారం నమాజ్ చేసుకునేందుకు ఎఎస్ఐ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఆ సముదాయంలో పూజలు చేసుకునే ప్రత్యేక హక్కులు తమకే కావాలని కోరుతూ ఈ ఉత్తర్వును హిందూ వర్గం హైకోర్టులో సవాలు చేసింది. ఈ ఏడాది ఏప్రిల్ 6న ఈ కేసుకు సంబంధించిన ఐదు పిటిషన్లు, ఒక రిట్ అప్పీల్ పై విచారణలను ప్రారంభించిన జస్టిస్ విజయ్ కుమార్ శుక్లా, జస్టిస్ అలోక్ అవస్థిలతో కూడిన ఇండోర్ ధర్మాసనం మే 12న తీర్పును రిజర్వ్ చేసింది. ఈ కట్టడాన్ని ఆలయంగా పేర్కొంటూ నేడు తీర్పు వెల్లడించింది.

# రాత్రిళ్లు... ఉక్కపోతే!

- హైదరాబాద్, బెంగళూరు సహా దాదాపుగా అన్ని మహానగరాలు, పట్టణాల్లో ఇదే సమస్య
- పగటి అధిక ఉష్ణోగ్రతల వేడి రాత్రికి చల్లబడక జనం ఉక్కిరి బిక్కిరి
- ఇళ్లలో తరచుగా రాత్రి సమయాల్లోనూ 32 నుంచి 36 డిగ్రీల మధ్య కొనసాగుతున్న ఉష్ణోగ్రతలు
- 2025 అక్టోబర్ నుంచి 2026 ఏప్రిల్ వరకు భారత్‌లో నిర్వహించిన క్లైమేట్ ట్రెండ్స్ అధ్యయనంలో వెల్లడి

రాత్రి సమయాల్లోనూ ఉక్కపోత, వేడి వాతావరణంతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. మండువేసవిలో సూర్యాస్తమయం తర్వాత చాలా సేపటి వరకు పడకగదులు ఉక్కపోతగానే ఉంటున్నాయి. దీంతో నిద్రకు అంతరాయం కలగడం, చిరాకు పెరగడం వంటి వాటితో మరుసటి రోజు పని, కార్యకలాపాల నిర్వహణలో ఉత్సాహం, చురుకుదనం కోల్పోయి ఉత్పాదకత కూడా ప్రభావితమవుతోంది. హైదరాబాద్, బెంగళూరు సహా దాదాపుగా అన్ని మహానగరాలు, పట్టణాల్లో ఇదే సమస్య తీవ్రరూపం దాల్చుతోంది. ఈ పరిస్థితుల్లో ఇళ్లలో రాత్రిపూట వేడిమి ఒక తీవ్రమైన సంక్షోభంగా మారుతోంది. సూర్యాస్తమయం తర్వాత ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గకపోవడం వల్ల, పగటిపూట వేడి నుంచి భౌతికంగా కోలుకోవడానికి వీలులేకుండా ఒక 'ఉష్ణ లోటు' ఏర్పడుతోంది. 2026 వివిధ అధ్యయనాలు, నివేదికల ప్రకారం చూస్తే...2026 మే నాటికి భారత్‌లో పగటి కంటే రాత్రుళ్లే వేగంగా వేడెక్కుతున్నాయని, 76% జనాభా తీవ్రమైన, మిశ్రమ వడగాలుల బారిన పడే అధిక ప్రమాదంలో ఉన్నారని వెల్లడైంది.



### ఇదీ అధ్యయనం...

2025 అక్టోబర్ నుంచి 2026 ఏప్రిల్ మధ్య ఏడు నెలల హై--రిజల్యూషన్ సెన్సార్ డేటా ఆధారంగా క్లైమేట్ ట్రెండ్స్ సంస్థ నిర్వహించిన అధ్యయనం పెరుగుతున్న వాతావరణ ముప్పును సూచిస్తోంది. ఉదయం నుంచి కాంక్రీట్ గోడలు, నేలలు నిల్వ ఉంచుకున్న ఎండ వేడిమి విడుదల కావడం వల్ల, రాత్రి 8, 9 గంటల ప్రాంతంలో ఉష్ణోగ్రతలు దాదాపు 34.7ని సెంటిగ్రేడ్‌ల గరిష్ట స్థాయికి చేరుకుంటున్నాయి. తెల్లవారుజామున కూడా, ఉష్ణోగ్రతలు 33.8ని నుంచి 34ని సెంటిగ్రేడ్‌ల మధ్యే ఉండటంతో ఇళ్లల్లోని వారికి పెద్దగా ఉపశమనం లభించడం లేదు. ది లాన్సెట్ ప్లానెటరీ హెల్త్‌లో ప్రచురితమైన ఈ పరిశోధనలో వడగాలుల సమయంలో రాత్రిపూట ఉష్ణోగ్రతలు పెరగడానికి, మరణాల రేటు పెరగడానికి మధ్య బలమైన సంబంధాలు ఉన్నాయని వెల్లడైంది. నిద్రపై జరిపిన అధ్యయనాలు ఇంకా సూచించేదేమిటంటే, ఇళ్లలో 26--28 నిసెంటిగ్రేడ్‌ల కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నిద్ర నాణ్యతను గణనీయంగా దెబ్బతీస్తాయి, అయితే 30ని సెంటిగ్రేడ్‌ల మించిన ఉష్ణోగ్రతలు దీర్ఘకాలిక అసౌకర్యానికి క్రమంగా పెరిగే శారీరక ఒత్తిడికి దోహదం చేస్తాయి. తాజాగా ఇండియా హీట్ సమ్మిట్--2026 సందర్భంగా ఈ నివేదికను విడుదల చేశారు.

### పట్టణ ప్రణాళికలు.. పర్యావరణహితంగా లేకే సమస్యలు

మనదేశంలో నగరీకరణ అత్యంత వేగంగా వ్యాపిస్తుండడంతో, నగరాలు, పట్టణాలు 'కాంక్రీట్ జంగిల్లు'గా మారాయి. హైదరాబాద్, బెంగళూరు ఇతర నగరాల్లో పట్టణ ప్రణాళికలు, పర్యావరణహితంగా లేకనే సమస్యలు తీవ్రమవుతున్నాయి. ఇప్పటివరకున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలేవి కూడా నగరీకరణపై ప్రణాళికాబద్ధమైన ప్లానింగ్ విషయంలో ఎలాంటి నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేదు. అర్బనైజేషన్‌కు సంబంధించి ఒక బ్లూప్రింట్, కచి?చతమైన ప్లానింగ్, దీర్ఘకాలిక నగర సుస్థిరాభివృద్ధి, ప్రకృతి, పర్యావరణ అనుకూల 'డిజైన్ విత్ నేచర్'వంటివి, గాలి వీచే దిశ, వర్షపాతం, బహిరంగ, ఖాళీస్థలాలు, ప్రజల అవసరాలకు తగ్గట్టుగా క్రీడామైదానాలు, పార్కులు, స్కూళ్లు వంటి వాటిని అంతర్భాగం చేసి 'లేయర్డ్ ప్లానింగ్'చేయాల్సి ఉండగా అది జరగలేదు.

### అధ్యయనం ముఖ్యాంశాలు...

గత దశాబ్ద కాలంలో ఇండో--గంగా మైదానంలో తేమ స్థాయిలు 10% పెరిగాయి

దీనివల్ల ఉష్ణోగ్రత 3--5ని సెంటిగ్రేడ్లు అధికంగా ఉన్నట్టు అనిపిస్తుంది

రాత్రిపూట సహజంగా చల్లబడే ప్రక్రియను అణచివేస్తుంది

అధిక ఉష్ణోగ్రతల కారణంగా వేసవిలో దాదాపు 49% మంది ప్రజలు నిద్రపోవడానికి ఇబ్బంది పడుతున్నారు

రాత్రులు వెచ్చగా ఉన్నప్పుడు, మానవ శరీరం చల్లబడలేదు, దీనివల్ల శరీరంలో వేడి భారం పెరిగి పక్షవాతం, గుండె, మూత్రపిండాల సమస్యల ప్రమాదం పెరుగుతుంది

# త్వరలో ట్రావెల్ ట్యాక్స్.. విదేశాలకెళ్తే వాయింపే!

**నెక్స్ట్ టార్గెట్ ఫారిన్ ట్రిప్**

**ట్యాక్సులు/సెస్సులు/సర్‌చార్జీ వడ్డింపుపై దృష్టి**

**తాత్కాలికంగా ఏడాది పాటు అమలు చేసే అవకాశం**

**డాలర్లను కాపాడుకునే ప్రయత్నమే**



అంతర్జాతీయ పరిణామాలతో వేగంగా కరిగిపోతున్న విదేశీ మారక నిల్వలను (డాలర్లు) కాపాడుకోవడం కోసం 'బంగారం కొనడాన్ని తగ్గించుకోండి. పెట్రోల్ వినియోగాన్ని తగ్గించుకోండి. విదేశీ ప్రయాణాలను తగ్గించుకోండి అంటూ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ సూచించారు. అందుకు అనుగుణంగానే ఇందులో మొదటి రెండింటినీ కట్టడి చేసేందుకు ఇప్పటికే ప్రభుత్వం చర్యలు తీసుకుంది. పసిడి కొనుగోళ్లకు కాస్త అడ్డుకట్ట వేసేందుకు బంగారంపై సుంకాలను పెంచింది. అలాగే పెట్రోల్ ధరలను తాజాగా పెంచింది. ఇక, ఇప్పుడు విదేశీ ప్రయాణాల వంతు వచ్చింది. అనవసర విదేశీ విహారయాత్రలు, పర్యటనలను తగ్గించే దిశగా ఫారిన్ ట్రావెల్‌ని మరింత ఖరీదైన వ్యవహారంగా మార్చబోతున్న సూచనలు కనిపిస్తున్నాయి. విదేశీ ప్రయాణాలపై ట్యాక్స్‌లు/సెస్సులు/సర్‌చార్జీలు వేసే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. ఇప్పటికైతే ఇంకా ఏ నిర్ణయం తీసుకోకపోయినప్పటికీ, రేపో మాపో వడ్డించడమైతే ఖాయమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తాత్కాలికంగా ఏడాది పాటు వర్తించేలా ట్యాక్స్ విధించవచ్చని భావిస్తున్నారు. విదేశీ పర్యటనలపై విధించే ట్యాక్సులు, సెస్సులు, సర్‌చార్జీల ద్వారా వచ్చే నిధులు మొత్తం కేంద్రం, రాష్ట్రాల ఉమ్మడి ఖాతాలోకి కాకుండా నేరుగా కేంద్రం ఖాతాలోకే వెళ్లొచ్చని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఇలా వచ్చిన నిధులతో, క్రూడాయిల్ దిగుమతుల వ్యయాల భారాన్ని కాస్త భర్తీ చేసుకోవచ్చనే ఆలోచన ఉన్నట్లు పేర్కొన్నాయి. దీనిపై అత్యున్నత స్థాయిలో సమాలోచనలు జరుగుతున్నట్లు తెలుస్తోంది.

### 232 బిలియన్ డాలర్ల టూరిజం పరిశ్రమ..

దాదాపు 231.6 బిలియన్ డాలర్ల విలువతో భారత్ టూరిజం రంగం ప్రపంచంలోనే ఎనిమిదో స్థానంలో ఉంది. వచ్చే దశాబ్ద కాలంలో నాలుగో స్థానానికి ఎగబాకుతుందనే అంచనాలు ఉన్నాయి. ప్రస్తుతం ఈ రంగం దేశీయంగా 10 శాతం మేర ఉద్యోగాలను కల్పిస్తోంది. పెరుగుతున్న ఆదాయాలు, వీసాల లభ్యత సులభతరం కావడం, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల ప్రభావం, డెస్టినేషన్ వెడ్డింగ్‌ల్లాంటి అంశాలతో విదేశీ ప్రయాణాలపై ఆసక్తి పెరుగుతున్న నేపథ్యంలో ఫారిన్ ట్రావెల్ సెగ్మెంట్ గణనీయంగా విస్తరిస్తోంది. 2024లో విదేశీ పర్యటనల వ్యయాలు సుమారు 18.82 బిలియన్ డాలర్లుగా ఉండగా 2034 నాటికి 55.39 బిలియన్ డాలర్లకు పెరుగుతాయనే అంచనాలు ఉన్నాయి. 2025లో భారత్ నుంచి విదేశాలకు వెళ్లే వారి సంఖ్య 6 శాతం పెరిగి 3.27 కోట్లకు చేరినట్లు గణాంకాలు చెబుతున్నాయి. విదేశీ ప్రయాణాల విషయంలో 2019లో 10వ స్థానంలో ఉన్న భారత్ 2027 నాటికి అయిదో స్థానానికి చేరుకుంటుందనే అంచనాలు నెలకొన్నాయి. ఇది సంతోషించాల్సిన విషయమే అయినప్పటికీ ప్రస్తుతం డాలర్ నిల్వలను కాపాడుకోవాల్సి వస్తుండటంతో అనవసర విదేశీ పర్యటనలకు కళ్లెం వేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి.

### దేశీ ట్రావెల్‌కి దన్ను..

విదేశీ ప్రయాణాలు తగ్గించుకోవాలన్న ప్రధాని మోదీ పిలుపుతో దేశీయంగా పర్యాటకానికి ఊతం లభించవచ్చని పరిశ్రమ వర్గాలు ఆశిస్తున్నాయి. ఇన్‌క్రెడిబుల్ ఇండియా ప్రచార కార్యక్రమం ద్వారా విదేశీ టూరిస్టులను కూడా ఆకర్షించగలిగితే ఆ విధంగా ఫారెక్స్‌ని సమకూర్చుకునేందుకు వీలవుతుందని ట్రావెల్ వర్గాలు చెబుతున్నాయి.

### విదేశీ ఫ్లైట్స్ రేట్లకు రెక్కలు..

ఇంధన వ్యయాలు, గగనతలాలపై ఆంక్షలు, నిర్వహణపరమైన అనిశ?చతులతో ఇప్పటికే పలు అంతర్జాతీయ రూట్లలో ఫ్లయిట్ చార్జీల రేట్లు ఆకాశాన్నంటుతున్నాయి. ఎయిరిండియాలాంటి దేశీ విమానయాన సంస్థలు భారాన్ని భరించలేక కొన్ని రూట్లలో ఫ్లయిట్స్‌ని రద్దు కూడా చేస్తున్నాయి. వచ్చే మూడు నెలల వ్యవధిలో వారానికి దాదాపు వంద ఇంటర్నేషనల ఫ్లయిట్ సర?వసులను తగ్గించుకుంటున్నట్లు ఎయిరిండియా తెలిపింది. అలాగే ఏడు రూట్లలో సర?వసులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. దీనితో మొత్తం మీద విదేశీ రూట్లలో సీట్లు సుమారు 27 శాతం తగ్గుతాయని పేర్కొంది. పశ?చమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగినంత వరకు ఇంటర్నేషనల్ ఫ్లయిట్స్‌పై ప్రభావం తప్పదని ట్రావెల్ బుకింగ్ అగ్రిగేటర్ సంస్థ ఇక్సిగో వర్గాలు పేర్కొన్నాయి.

# మత్స్య సంక్షోభం

ఐసిఏఆర్-సిఎంఎఫ్ఆర్ఐ విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం రాష్ట్రంలోని సముద్ర మత్స్యరంగం తీవ్ర సంక్షోభం దిశగా ప్రయాణిస్తోంది. ఈ నివేదిక ప్రకారం 2025లో రాష్ట్రంలో సముద్ర చేపల ఉత్పత్తి 1.52 లక్షల టన్నులు మాత్రమే! ఇది 2024తో పోలిస్తే 13 శాతం, 2023తో పోలిస్తే 20 శాతం తగ్గుదల. 2022లో సుమారు 2.16 లక్షల టన్నుల వద్ద ఉన్న ఉత్పత్తి మూడేళ్లలోనే దాదాపు మూడో వంతు క్షీణించడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. కాకినాడ, విశాఖపట్నం వంటి హార్బర్లు చేపల వేటలో ఇప్పటికీ కీలకంగా ఉన్నప్పటికీ ఇక్కడ కూడా ఉత్పత్తి తగ్గుతోంది. ఈ నివేదిక ప్రకారం ఈ రెండు జిల్లాలలోనూ మోటరైజ్డ్ పడవల వేట 35 శాతం పడిపోయింది. ఆగస్టు -- అక్టోబర్ మధ్య ఐదు వారాలకు పైగా సముద్రంలోకి వెళ్లలేకపోయామని స్థానిక మత్స్యకారులు చెబుతుండగా, మరోవైపు భారీ మెకనైజ్డ్ బోట్లు, మల్టీ డే ట్రాలర్లతో డీప్ సీ ఫిషింగ్ అడ్డు, అదుపు లేకుండా సాగుతోంది. దీంతో చిన్న మత్స్యకారుల జీవనం కుదేలవుతోంది. అదే సమయంలో సముద్ర జీవ వైవిధ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. 2024లో నమోదైన 404 సముద్ర జీవజాతులు 2025లో 371కు పడిపోయినట్లు నివేదిక పేర్కొంది. ఇండియన్ మాకరెల్ వంటి ప్రధాన చేపల మార్కెట్ లభ్యత (ల్యాండింగ్స్) కొన్ని సంవత్సరాలలోనే 32 వేల టన్నుల నుంచి 9 వేల టన్నులకు పడిపోయిందని నివేదికలో పేర్కొన్నారు. రిబ్బన్ ఫిష్ లభ్యత కూడా తగ్గుతోంది. శ్రీకాకుళం-విజయనగరం ప్రాంతంలో ఉత్పత్తి గణనీయంగా తగ్గుతోందని, నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, కృష్ణా జిల్లాల్లో వేట దినాలు తగ్గడంతో పాటు, కొన్ని రకాల చేపలు దొరకడం లేదని నివేదిక తెలపడం గమనార్హం. ఈ పరిణామాలను సముద్ర పర్యావరణ వ్యవస్థలో వస్తున్న మార్పులకు సంబంధించిన స్పష్టమైన హెచ్చరికగా భావించాలి. ఈ సంక్షోభాన్ని కేవలం తుఫానులు, వాతావరణ మార్పులతో మాత్రమే పరిమితం చేయలేం. తీర ప్రాంతంలో వేగంగా విస్తరిస్తున్న పారిశ్రామికీకరణ, పోర్టులు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, ఆక్వా పరిశ్రమలు, రసాయన కాలుష్యం, సముద్ర తీరాల ఆక్రమణ, మడ అడవుల విధ్వంసం ఇవన్నీ కలిసి తీర ప్రాంత పర్యావరణాన్ని, సముద్ర జీవవ్యవస్థను కుదేలు చేస్తున్నాయి. పోర్టుల కోసం జరిగే డ్రెడ్జింగ్ వల్ల చేపల గుడ్ల పెంపక ప్రాంతాలు నాశనమవుతున్నాయి. రసాయన పరిశ్రమలు, థర్మల్ ప్లాంట్ల నుంచి విడుదలయ్యే వేడి నీరు సముద్ర ఉష్ణోగ్రతలను పెంచి చేపల వలసలను మార్చేస్తోంది. ఆక్వా పరిశ్రమల రసాయన వ్యర్థాలు, యాంటీబయోటిక్స్ సముద్ర జలాల్లో కలవడం వల్ల తీర ప్రాంత జీవ వైవిధ్యంపై తీవ్రంగా ప్రభావం చూపుతోంది. ఇటీవల ఆలివ్‌రిడ్లే తాబేళ్ల పరిరక్షణ ఒక సవాల్‌గా మారిన విషయం తెలిసిందే. తాజాగా తెరమీదకు వచ్చి రేర్ ఎర్త్ మినరల్స్ తవ్వకాల ప్రతిపాదన కొత్త ప్రమాదాన్ని తీసుకువచ్చింది. ం



తీరంలో ఇల్మెనైట్, మోనజైట్ వంటి ఖనిజాల తవ్వకాలు ప్రారంభమైతే తీరప్రాంత ఇసుక సహజ సమతుల్యత దెబ్బతినే ప్రమాదం ఉంది. అదే జరిగితే తీర ప్రాంతం వేగంగా క్షీణిస్తుందని పలు అంతర్జాతీయ అధ్యయనాలు చెబుతున్నాయి. మోనజైట్‌లో ఉండే థోరియం కారణంగా రేడియేషన్ ప్రమాదాలు తలెత్తే అవకాశం ఉందన్న ఆందోళనను పర్యావరణవేత్తలు వ్యక్తం చేస్తున్నారు. సముద్ర తీరాన్ని కేవలం కాసులు కురిపించే ప్రాంతంగా చూడటం సరికాదు. నిజానికి అది కోట్లాది మంది తీరప్రాంత ప్రజల జీవనాధారం, ఆహార భద్రతకు మూలం, ప్రకృతి సమతుల్యతకు అత్యంత కీలకమైన జీవవ్యవస్థ. కానీ బ్లూ ఎకానమీ' పోర్ట్ ఆధారిత వృద్ధి' 'రేర్ ఎర్త్ మినరల్స్' పేర్లతో చేపడుతున్న ప్రాజెక్టులు చివరకు కార్పొరేట్ల ఖజానాలను పెంచడానికే పరిమితమవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే అదాని ప్రదేశ్‌గా మారిందన్న విమర్శలు ఉన్నాయి. మత్స్యకారుల జీవన భద్రత, సముద్ర పర్యావరణ పరిరక్షణ, తీర జీవవైవిధ్య సంరక్షణను విస్మరించి వాణిజ్య ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తే మరిన్ని తీవ్ర పరిణామాలు చోటుచేసుకునే ప్రమాదం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కోవాలి. ఉపాధి కల్పనకు ప్రాధాన్యత ఇస్తూనే పర్యావరణ హిత విధానాలను అమలు చేయాలి. సముద్రాన్ని కాపాడటం అంటే కేవలం ప్రకృతిని కాదు. మత్స్యకారుల భవిష్యత్తును, తీర ప్రజల అస్తిత్వాన్ని, సమాజ ఆహార భద్రతను కాపాడటమే అన్న విషయాన్ని పాలకులు గుర్తించాల్సిన సమయం వచ్చింది.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక
బుధవారం - 03 - జూన్ - 2026

# 'విటమిన్ సి ' రామ రక్ష

శక్తిమంతమైన సూక్ష్మపోషకాల్లో విటమిన్ సి ఒకటి. ఇది శరీరంలో రకరకాల పనుల్లో పాలు పంచుకుంటుంది. చర్మం, కండర బంధనాలు, రక్తనాళాలు ఆరోగ్యంగా ఉండటానికి అత్యవసరమైన కొలాజెన్ ప్రొటీన్ తయారీ.. గాయాలు, గాయాలతో తలెత్తే మచ్చలు మానటం.. ఎముకలు, మృదులాస్థి, దంతాల బలోపేతం.. శాకాహారం నుంచి ఐరన్ శోషణ వంటివన్నీ దీని చలవే. ఇంతటి మహా పోషకం కాబట్టే ఆరోగ్య సంరక్షణలో దీనికి అంత ప్రాధాన్యం. దీనిపై అపోహలకూ కొదవలేదు. మాత్రల రూపంలో పెద్దమొత్తంలో తీసుకోవాలని భావించేవారు ఎందరో. ఇందులో నిజమెంత? మన శరీరం విటమిన్ సి తయారు చేసుకోలేదు. ఆహారం ద్వారానే తీసుకోవాల్సి ఉంటుంది. రోజుకు ఎంత అవసరమనేది వయసు, లింగ భేదం, జీవిత దశలను బట్టి ఆధారపడి ఉంటుంది. వ్యక్తుల ఆరోగ్య పరిస్థితులు, జీవనశైలి వంటి వాటిని బట్టి కొందరికి ఎక్కువ, తక్కువ అవసరమవ్వచ్చు. పెద్దవారిలో (19 ఏళ్లు పైబడిన) మగవారికి 90 ఎంజీ, ఆడవారికి 75 ఎంజీ, గర్భిణులకు 85 ఎంజీ, పాలిచ్చే తల్లులకు 120 ఎంజీ అవసరం. (పొగతాగేవారైతే మామూలు వాళ్ల కన్నా 35 ఎంజీ అదనంగా తీసుకోవాలి)

### ఇలా మేలు చేస్తుంది


సహజ రక్షణ వ్యవస్థలను మెరుగు పరచటం ద్వారా రోగనిరోధక వ్యవస్థ బలోపేతం కావటానికి.. అది సక్రమంగా, సమర్థంగా పనిచేయటంలో విటమిన్ సి కీలక పాత్ర పోషిస్తుంది. నాడీ కణాల మధ్య సమాచార ప్రసారానికి తోడ్పడే సమాచార వాహకాల తయారీకీ సాయం చేస్తుంది. కొందరికి వయసు మీద పడుతున్నకొద్దీ కంట్లోని మాక్యులా క్షీణిస్తుంటుంది (ఏఎండీ). ఆహార రూపంలో విటమిన్ సి తీసుంటే ఇది ముదిరే వేగం తగ్గుతున్నట్టు తేలింది. పెద్దమొత్తంలో విటమిన్ సితో శుక్లాల ముప్పు తగ్గుతున్నట్టు బయటపడింది గానీ మాత్రలతో మిశ్రమ ఫలితాలే కనిపించాయి. విటమిన్ సి అత్యంత శక్తిమంతమైన యాంటీఆక్సిడెంట్ కూడా. విచ్చలవిడిగా సంచరిస్తూ కణాలు, కణజాలాలను దెబ్బతీసే విశృంఖల కణాలనూ నిలువరిస్తుంది. ఇలా క్యాన్సర్ల ముప్పు తగ్గటానికీ తోడ్పడుతుంది. అలాగని మాత్రలు వేసుకుంటే చాలనుకుంటున్నారేమో. ఒక్క విటమిన్ సి మాత్రలతో అంత ఉపయోగమేమీ ఉండదు.

### అతిగా తీసుకోవద్దు

సాధారణంగా విటమిన్ సి సురక్షితమైందే. కానీ అతిగా.. అంటే రోజుకు 2,000 ఎంజీ కన్నా ఎక్కువగా తీసుకుంటే శరీరం శోషించుకోలేదు. ఫలితంగా విరేచనాలు, వికారం, కడుపు నొప్పి వంటి దుష్ప్రభావాలు తలెత్తొచ్చు. అరుదుగా.. ముఖ్యంగా కిడ్నీ జబ్బులతో బాధపడేవారికి కిడ్నీ రాళ్లు ఏర్పడొచ్చు. గర్భిణులు మరీ ఎక్కువగా తీసుకుంటే పుట్టిన తర్వాత పిల్లల్లో విటమిన్ సి మోతాదుల మీద ప్రభావం చూపొచ్చు.

### అపోహాలు వద్దు

విటమిన్ సి జలుబును నివారిస్తుందని, ఒకవేళ జలుబైనా త్వరగా తగ్గేలా చేస్తుందని చాలామంది భావిస్తుంటారు. కానీ ఇదేమంత నిజం కాదని పరిశోధనలు సూచిస్తున్నాయి. తరచూ విటమిన్ సి తీసుకోవటం వల్ల జలుబు వచ్చే అవకాశాలు తగ్గుతున్న దాఖలాలు కనిపించలేదు. జలుబుతో బాధపడే రోజులను, తీవ్రతను కొంతవరకు తగ్గిస్తున్నట్టు కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. అందువల్ల జలుబు నివారణకు ప్రత్యేకించి విటమిన్ సి మాత్రలు వాడాల్సిన పనేమీ లేదు. ఆహారం ద్వారా తగినంత లభించేలా చూసుకుంటే చాలు. అధిక రక్తపోటు, గుండెజబ్బును విటమిన్ సి తగ్గిస్తుందనేది మరికొందరి నమ్మకం. విటమిన్ సి, గుండె ఆరోగ్యం మధ్య సంబంధం ఉంటున్నట్టు స్పష్టంగా బయటపడలేదు. దీన్ని పెద్దమొత్తంలో.. ముఖ్యంగా పండ్లు, కూరగాయల ద్వారా తీసుకుంటే గుండె జబ్బు, పక్షవాతం ముప్పు తగ్గుతున్నట్టు కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. విటమిన్ సిలోని యాంటీఆక్సిడెంట్ గుణాలే దీనికి కారణం. అయితే గుండెజబ్బు తగ్గటం, నివారణలో విటమిన్ సి మాత్రలతో పెద్దగా ప్రయోజనాలు కనిపించటం లేదని ప్రయోగ పరీక్షలు చెబుతున్నాయి.




### వీటిల్లో దండిగా

గోబీపువ్వు, బ్రోకలీ, పచ్చి మిరప, క్యాప్సికం, క్యాబేజీ, బంగాళాదుంప, చిలగడ దుంప, టమోటా, పాలకూర, నిమ్మకాయ, ఉసిరి వంటి వాటిల్లో విటమిన్ సి దండిగా ఉంటుంది. పండ్ల విషయానికి వస్తే బత్తాయి, నారింజ, జామ, మామిడి, బొప్పాయి, పుచ్చకాయ, కివీ వంటి వాటిల్లో బాగా లభిస్తుంది. కూరగాయలను వండితే.. ముఖ్యంగా నీటిలో మరిగిస్తే విటమిన్ సి మోతాదులు తగ్గుతాయి. అందువల్ల ఆవిరి మీద గానీ మైక్రోవేవ్ ఓవెన్‌లో గానీ ఉడికించటం మంచిది. మరీ ఎక్కువకాలం నిల్వ ఉంచినా, వెలుతురు సోకినా విటమిన్ సి క్షీణించే అవకాశముంది.

# ఈ షాట్ తాగితే చాలు.. గుండె అర్టెరీ బ్లాక్ అయ్యే ఛాన్సే లేదు..!



అర్టెరీ బ్లాక్ అవ్వడం వల్ల గుండెపోటు సమస్యలు వచ్చి ప్రాణాలు పోతున్నాయి. ఈ మధ్య కాలంలో వయసుతో సంబంధం లేకుండా గుండెపోటు సమస్యలు వస్తూనే ఉన్నాయి. ప్రధానంగా అర్టెరీ బ్లాక్ అనేది మనకు ముందుగా తెలియకుండా ఉంటుంది. ఒకేసారి హఠాత్తుగా సంభవించడంతో ప్రాణాలు పోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అయితే గుండె ప్రమాదాలు రాకుండా ఉండటానికి మన డైట్ లో కొన్ని మార్పులు చేసుకోవాలి. ఉసిరిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది అర్టెరీ గోడలు డ్యామేజ్ కాకుండా కాపాడుతుంది. పసుపులో ఉండే కర్క్యూమీన్ నొప్పుల సమస్యలను తగ్గించి రక్తనాళాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. అయితే రెండిటిని కలిపి తీసుకోవడం వల్ల మంచి ఫలితాలు లభిస్తాయి



### కొలెస్ట్రాల్ తగ్గిస్తుంది..

ఉసిరి పసుపు కలిపిన షాట్ తీసుకోవటం వల్ల మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గిపోయి మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. తద్వారా అర్టెరీ బ్లాక్ కాకుండా ఉంటుంది. ట్రై గ్లైజరైడ్స్ స్థాయిలను తగ్గిస్తుంది. పసుపు మంట సమస్యను తగ్గించేస్తుంది. రక్త సరఫరాను కూడా మెరుగు చేస్తుంది. ఈ షాట్ తీసుకోవడం వల్ల బిపి అదుపులో ఉండి రక్తం గడ్డకట్టకుండా కాపాడుతుంది. స్ట్రెస్ మంచి ఆహారం తీసుకోకపోవడం వల్ల ఆ రక్తనాళాలు నీరసించిపోతాయి. అయితే ఉసిరిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్ పసుపులో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరి గుణాలు కలిపి ఇవి ఎండోటేలియల్ పనితీరును కూడా మెరుగు చేస్తుంది. పసుపులో ఉండే కర్క్యూమీన్ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కలిగి ఉంటుంది. ఇది నరాల పనితీరును మెరుగు చేస్తుంది. రక్తనాళాలను ఉపశమనం కలిగించే గుణం కలిగి ఉంటుంది.రక్తనాళాలు ఉపశమనం కలిగించడానికి నైట్రిక్ ఆక్సైడ్ ఎంతో ముఖ్యం ఇది రక్త సరఫరాను కూడా మెరుగు చేస్తుంది. కొన్ని నివేదికల ప్రకారం ఉసిరిలో నైట్రిక్ ఆక్సైడ్ స్థాయిలు పెంచే గుణం ఉంది. పసుపు నైట్రిక్ ఆక్సైడ్ విడిపోకుండా కాపాడుతుంది. ఈ రెండు కలిపి బ్లడ్ ప్రెషర్ ని అదుపులో ఉంచుతాయి అయితే ఆక్సిటీవ్స్ స్ట్రెస్ రాకుండా కాపాడుకోవాలి. ప్రధానంగా కాలుష్యం, ప్రాసెస్ చేసిన ఆహారాలు తీసుకోవటం వల్ల ఫ్రీ రాడికల్ డామేజ్ అవుతుంది. దీంతో పాటుగా వ్యవస్థపై బలమైన ప్రభావం పడుతుంది. ఉసిరి, పసుపు తీసుకోవడం వల్ల ఇది మన గుండెకు ఒక షీల్డ్ ఇలా పనిచేస్తుంది. అర్టెరీ బ్లాక్ కాకుండా కాపాడుతుంది.

# పచ్చి బొప్పాయితో ఈ ప్రాణాంతక వ్యాధికి చెక్ పెట్టొచ్చు తెలుసా?

సాధారణంగా మనం పండిన బొప్పాయి తింటాం. అయితే పచ్చి బొప్పాయితో కూడా బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. దీన్ని సలాడ్ రూపంలో తీసుకోవచ్చు. పచ్చి బొప్పాయి తీసుకోవడం వల్ల ప్లేట్‌లెట్స్ స్థాయిలు హఠాత్తుగా పెరుగుతాయి. తద్వారా డెంగీ, మలేరియా త్వరగా తగ్గిపోతుంది. పచ్చి బొప్పాయిలో ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో విటమిన్ ఏ, విటమిన్ సి, ఇమ్యూనిటీ వ్యవస్థను బలపరుస్తుంది. తద్వారా సీజనల్ జబ్బుల నుంచి బయట పడేస్తుంది. ఇందులో పొటాషియం, ఫోలేట్ కూడా ఉంటుంది. పచ్చి బొప్పాయి మంచి ఎలక్ట్రో లైట్ ని కూడా సమతులం చేస్తుంది. బొప్పాయిలో పప్పెయిన్ అనే ఎంజైమ్ ఉంటుంది. దీంట్లో ఇది ప్రోటీన్ విడగొట్టడంలో సహాయం చేస్తుంది. జీర్ణ ఆరోగ్యానికి సహాయపడుతుంది. ఆరోగ్యకరమైన పేగు కదలికలకు తోడ్పడుతుంది. అంతేకాదు పచ్చి బొప్పాయిలో ఎక్కువ శాతం ఫైబర్ ఉండటం వల్ల బరువు నిర్వహణలో ఉంటుంది. ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కూడా ఉండటం వల్ల ప్రాణాంతక ఆరోగ్య సమస్యల నుంచి బయటపడతారు.

### జీర్ణ ఆరోగ్యం..

పచ్చి బొప్పాయిలో జీర్ణ ఆరోగ్యానికి సహాయపడే ఎంజైమ్ ఉంటుంది. దీని పప్పెయిన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఆహారాన్ని విడగొట్టడంలో కీలక పాత్ర పోషిస్తుంది. తద్వారా జీర్ణ ఆరోగ్యానికి సహాయపడుతుంది. అంతేకాదు పచ్చి బొప్పాయిని చాలా రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన పేగు కదలికలకు సహాయపడుతుంది. ఇందులోని ఫైబర్ దీర్ఘకాలిక మలబద్ధక సమస్యకు చక్కని రెమిడీ.

### బరువు నిర్వహణ..

మీరు బరువు తగ్గాలనుకుంటే పచ్చి బొప్పాయిని సలాడ్ రూపంలో తీసుకోండి. ఇందులో క్యాలరీలు, తక్కువ ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. కాబట్టి కడుపు నిండిన అనుభూతి ఎక్కువ సమయం పాటు కలుగుతుంది. తద్వారా అతిగా తినకుండా ఉంటారు. పచ్చి బొప్పాయి సలాడ్ లేకపోతే సైడ్ డిష్ లో కూడా తినవచ్చు.



### యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ..

పచ్చి బొప్పాయిలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇందులో ప్రధానంగా విటమిన్ సి ఫ్లేవనాయిడ్స్ యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది మంట సమస్యను తగ్గిస్తుంది. ప్రాణాంతక ఆరోగ్య సమస్యలకు దూరంగా ఉంటుంది. ఈ పచ్చి బొప్పాయి రెగ్యులర్ గా తినడం వల్ల గుండె ఆరోగ్యంతో పాటు ఆర్థరైటీస్ సమస్యలు కూడా మంచి రెమిడీ.

### చర్మ ఆరోగ్యం..

పచ్చి బొప్పాయిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. దీంతో చర్మ సాగే గుణం అందిస్తుంది. త్వరగా వృద్ధాప్య ఛాయలు ముఖంపై కనిపించవు. యాంటీ ఆక్సిడెంట్లు కలిగి ఉండటం వల్ల ఆక్సిడేటీవ్ స్ట్రెస్ నుంచి స్కిన్ డ్యామేజ్ కాకుండా కాపాడుతుంది. పచ్చి బొప్పాయి సలాడ్ రూపంలో తీసుకుంటే చర్మం ఆరోగ్యంగా మెరుస్తూ ఉంటుంది. పచ్చి బొప్పాయిని జ్యూస్ రూపంలో తినవచ్చు. నేరుగా తినలేని వారు సలాడ్ రూపంలో తీసుకోవచ్చు. ఈ పచ్చి బొప్పాయి అని సులభంగా తయారు చేసుకోవచ్చు. ఒక పచ్చి బొప్పాయి ముక్క తీసుకొని అందులో టమాటాలు, క్యారెట్, బీన్స్ ఏదైనా సాస్, నిమ్మరసం పిండుకొని కాస్త చక్కెర వేసుకొని తీసుకోవాలి. ఇది రుచికరంగా ఉండటం మాత్రమే కాదు ఆరోగ్యకరం కూడా.



# మధుమేహం ఉన్నవారు చికెన్ తింటే మంచిదా?

మధుమేహం ఉన్నవారు చికెన్ తింటే మంచిదా?మధుమేహం ఉన్నవారు ఆహారం విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాలి. జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ముఖ్యమైన అంశం. ఎలాంటి ఆహారం తీసుకోవాలి..? ఎలాంటివి తీసుకోవద్దు అన్నదానిపై వారు ప్రత్యేక అవగాహన కలిగి ఉండటం చాలా ముఖ్యమంటున్నారు వైద్య నిపుణులు. మీరు డయాబెటిస్‌తో బాధపడుతున్నట్లయితే, మీరు చికెన్ తినాలా అని మీరు ఆలోచిస్తూ ఉండవచ్చు. అన్నింటికంటే మధుమేహ వ్యాధిగ్రస్తులు తరచుగా కొన్ని రకాల మాంసాన్ని తీసుకోకుండా ఉండాలని వైద్యులు సలహా ఇస్తారు. కానీ చికెన్ రెడ్ మీట్ కాదు కాబట్టి తినడం సురక్షితమని వైద్యులు సలహాలు ఇస్తున్నారు. మీరు దీన్ని ఎలా సిద్ధం చేస్తారనే దానిపై ఆధారపడి ఉంటుంది. మీరు డయాబెటిస్ డైట్‌లో భాగంగా చికెన్‌ని ఎలా, ఎందుకు తినవచ్చో తెలుసుకోండి. మధుమేహ వ్యాధిగ్రస్తులకు చికెన్ ఎలా ఉపయోగపడుతుంది.




తెలుసుకోవలసిన ముఖ్య అంశాలు చికెన్‌లో లీన్ ప్రోటీన్ ఉంటుంది. ఇది ఆరోగ్యానికి మంచిదని భావిస్తారు. చికెన్ మీ ఆకలిని అరికట్టడంలో సంతృప్తిని ప్రోత్సహించడంలో సహాయపడుతుంది. సరైన పద్ధతిలో ఉడికించినప్పుడు చికెన్ మీ రక్తంలో చక్కెర స్థాయిలు చాలా వేగంగా పెరగకుండా ఉంచడంలో మీకు సహాయపడుతుంది. చికెన్‌లో కొన్ని విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. ఇవి అదనపు ప్రయోజనాలను అందిస్తాయి. ఇది బరువు నిర్వహణకు కూడా మద్దతు ఇస్తుంది. ఇది తరచుగా మధుమేహంతో ముడిపడి ఉన్న సమస్య.

# డెంగ్యూ, మలేరియాలకు దివ్యౌషధం ఈ ఆకు..



లైఫ్ : శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్‌ను తొలగించడానికి లేదా రక్తాన్ని శుద్ధి చేయడంలో అద్భుతంగా పనిచేస్తుంది. అంతేకాదు అనేక వ్యాధులను నయం చేయడంలో కీలక పాత్రపోషిస్తుంది. ఇంతకీ ఏమిటి ఆ ఆకు అంటే..? తిప్పతీగ ఆకు.. అవును.. తిప్పతీగ ఆకు తీసుకోవడం వల్ల ఎన్నో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు.. అవేంటంటే..? తిప్పతీగ ఆకు.. దీనిని ఇంగ్లిష్ లో గిలోయ్ అంటారు. ఇది శరీరం రోగనిరోధక శక్తిని పెంచడంలో చాలా ప్రభావవంతంగా పరిగణిస్తారు. ముఖ్యంగా ఈ ఆకు డెంగ్యూ, మలేరియా, స్వైన్ ఫ్లూ మొదలైన వాటికి చాలాబాగా పనిచేస్తుంది. పచ్చి ఆకు తోపాటు, క్యాప్సూల్స్, జ్యూస్, పౌడర్ అన్నీ నేడు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి. ఇవి జీర్ణక్రియను మెరుగుపరచడంలోనూ, మధుమేహం లేదా ఆర్థరైటిస్ నుంచి బయటపడటానికి ఎంతో బాగా పనిచేస్తుందని పలు పరిశోధనలు వెల్లడించాయి.

### మధుమేహం..

మధుమేహం విషయంలో కూడా తిప్పతీగ ఆకులు, కాండం లేదా వేరుతో కషాయాలను తయారు చేసుకుని తాగడం ద్వారా, రక్తంలో చక్కెర స్థాయిని అద్భుతమైన రీతిలో నియంత్రిస్తుందని చెబుతున్నారు. అంతేకాకుండా, అసాధారణమైన ఇన్సులిన్ స్థాయిలను నియంత్రించడంలో కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

### ఆర్థరైటిస్ నొప్పి నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి..

ఆర్థరైటిస్‌లో తిప్పతీగ ఒక వరంలా పనిచేస్తుంది. రోజువారీ ఆహారంలో దీనిని చేర్చుకోవడం ద్వారా కీళ్ల నొప్పుల సమస్యను కూడా తగ్గించుకోవచ్చు. ఇందుకోసం ఎండబెట్టి పొడి చేసి రాత్రి వేడి పాలతో తాగి నిద్రిస్తే.. ఇది మీ నిద్రను మెరుగుపరచడమే కాకుండా కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం కలుగుతుంది.



జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది..

రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరచడంలో తిప్పతీగకు పోటీ లేదు. దీనిని తీసుకోవడం ద్వారా గ్యాస్, అసిడిటీ , మలబద్ధకం వంటి సమస్యలు రాకుండాచేస్తుంది. ప్రతి రోజూ ఉదయం ఖాళీ కడుపుతో తిప్పతీగ ఆకుల రసం తీసుకోవడం వల్ల జీర్ణశక్తికి అపారమైన ప్రయోజనాలు లభిస్తాయి.

### ఒత్తిడికి..

తిప్పతీగ తీసుకోవడం వల్ల శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్ తొలగిపోతాయి. అంతేకాదు ఇది ఒత్తిడిని తగ్గించడంలో చాలా సహాయపడుతుంది. టాక్సిన్స్ తొలగిపోయిన తర్వాత, మనస్సు ప్రశాంతంగా ఉంటుంది. ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగితుంది. ఇలాంటి కచ్చితమైన ఆరోగ్య సమాచారాన్ని అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు అందించే మరిన్ని విషయాలను మీరు తెలుసుకోవాలంటే సాక్షి లైఫ్ ను ఫాలో అవ్వండి..

## డ్రాగన్ పండులో ఉండే మ్యాజిక్ తెలిస్తే నమ్మలేనిఆరోగ్య ప్రయోజనాలు



డ్రాగన్ పండు చూడటానికి పింకు రంగులో కనిపిస్తుంది. ప్రస్తుతం మన దేశంలో కూడా విపరీతంగా వినియోగిస్తున్నారు. ప్రధానంగా యూఎస్, కరేబియన్, ఆస్ట్రేలియా, వియత్నాం, థాయిలాండ్, మలేషియా దేశంలో ఇది పండుతుంది. డ్రాగన్ ఫ్రూట్ మన డైట్ లో చేర్చుకోవడం వల్ల ఆరోగ్యకరమైన పేగు కదలికలకు సహాయపడుతుంది. అంతేకాదు ఇమ్యూనిటీ కూడా బూస్ట్ ఇస్తుంది. రెగ్యులర్గా మన డైట్ డ్రాగన్ చేర్చుకోవడం వల్ల చర్మ ఆరోగ్యం కూడా బాగుంటుంది. డ్రాగన్ ఫ్రూట్ తింటే ఇమ్యూనిటీ లెవెల్స్ కూడా పెరుగుతాయి. అంతే కాదు రక్తంలో చక్కెర స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి. ఇది చర్మ ఆరోగ్యానికి సహాయం ఉత్పత్తికి తోడ్పడుతుంది. డ్రాగన్ పండులో ఉండే యాంటీ ఆక్సిడెంట్సు, బెటాలైన్, ఫెనోలిక్ కాంపౌండ్, విటమిన్ సి డ్రాగన్ ఫ్రూట్ ఫ్రీ ర్యాడికల్ డ్యామేజ్ కాకుండా కాపాడుతుంది. ఇది ఆక్సిడేటివ్ స్ట్రెస్ నివారించి సెల్ డ్యామేజ్ కాకుండా ఇది సహాయపడుతుంది. ప్రాణాంతక గుండె, కాన్సర్ సమస్యలు రాకుండా ఇది కాపాడుతుంది. డ్రాగన్ పండులో ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది మంచి ఆరోగ్య కరమైన పేగు బ్యాక్టిరియా సహాయపడుతుంది. కొన్ని నివేదికల ప్రకారం డ్రాగన్ పండు తీసుకోవడం వల్ల కడుపు సమస్యలు తగ్గిపోతాయి. డ్రాగన్ పండు ఇమ్యూనిటీ పోస్టు ఇస్తుంది. తద్వారా సీజనల్ జబ్బులు రాకుండా ఉంటాయి. హానికర బ్యాక్టిరియా పెరగకుండా ఫంగల్ పెరుగుదలకు నివారిణిగా ఇది పనిచేస్తుంది. ఇది ఇమ్యూనిటీని బూస్ట్ చేయడం వల్ల సీజనల్ జబ్బులు బారిన పడకుండా ఉంటారు. అంతేకాదు డ్రాగన్ పండులో క్యాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఇందులోనే మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది. మంట నొప్పుల సమస్య కూడా రాదు.

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .